
కర్నూలు | నంద్యాల
వార్త
17 జనవరి 2026 శనివారం పేజీలు 4

# రావణ వాహనాదీశా.. పాహిమాం.. పాహిమాం..!




**శ్రీశైలం ప్రాజెక్టు జనవరి 16, ప్రభాతవార్త :**
శ్రీ గిరి క్షేత్రంలో మకర సంక్రమణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పంచాహ్నిక దీక్షతో ఏడు రోజుల పాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు అయిదవ రోజున శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. ఉత్సవాలలో భాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం జపాలు, పారాయణలు చేయడం జరిగింది. తరువాత మండపారాధనలు, పంచావరణార్చ నలు, రుద్ర హోమం కార్యక్రమాలను ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం ప్రదోషకాల పూజలను, హోమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడ్డాయి. రావణవాహన సేవ ఈబ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా శుక్రవారం సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు రావణ వాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవ మూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో రావణ వాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించ బడ్డాయి. ఆలయ రాజగోపురం నుండి బయలుదేరిన ఉత్సవమూర్తులు పురవీధులలో కన్నుల పండుగ గ్రామోత్సవం జరిపించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు దంపతులు అధికారులు, సభ్యులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# అరకొర.. వైద్య పరిజ్ఞానం..!

: చికిత్సలు సైలెన్ బాటిల్ పెడితే .. పచ్చనోట్ల పండగే
: పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్ఎంపీలు
: కమిషన్ల కోసం నిర్ధారణ పరీక్షలు
: ఎంబిబిఎస్ లను తలదన్నే విధంగా వైద్యం
: అనధికారికంగా దోపిడీల పర్వాలు



ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించడానికి ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రులు నిర్వీర్యంగా మారుతున్నాయి. వైద్యవిద్యను అభ్యసించి ఎంబిబిఎస్ పట్టాలు పొందిన డాక్టర్లు ప్రభుత్వ వైద్యులుగా మారిన తర్వాత వైద్య సేవలను అందించడం మరచిపోతున్నారు. వచ్చామా వెళ్ళామా అన్న రీతిలో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వెళ్ళుతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో డ్యూటీలను చేయకుండా ప్రైవేట్ ఆస్పత్రిలలో ఇచ్చే కమిషన్లకు ప్రభుత్వ వైద్యులు కక్కుర్తి పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందకపోవడంతో ప్రజలు చికిత్సల కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు పెడుతున్నారు. దీనివల్ల వైద్య శిఖామణులకు కాసుల వర్షం కురుస్తోంది. అయితే ఎంబిబిఎస్ చదివిన వైద్యుల కంటే ఆర్ఎంపీల హవా అధికంగా కనిపిస్తోంది. ఒక డాక్టర్ వద్ద కొంతకాలం శిక్షణ పొంది ఏమీ రాకపోయినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను అమాయకులుగా మార్చి అందినంత దండుకుంటున్నారు. ప్యాపిలి మండలంలో ఆర్ఎంపీల దందాపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

**ప్యాపిలి, జనవరి16, ప్రభాతవార్త:**
ప్యాపిలి పట్టణంతో పాటు పల్లెసీమలో కూడా ఆర్ఎంపీలు పుట్టగొడుగుల్లా పుట్టు కొస్తున్నారు. వైద్య పరిజ్ఞానం లేని వారు కూడ ఆర్ఎంపీలుగా చలామణి అవుతూ వచ్చిరాని వైద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ప్రథమ చికిత్సలకు పరిమితం కావలసిన ఆర్ఎంపీలు ఏకంగా ఆపరేషన్ చేసే స్థాయికి చేరుకోవడం శోచనీయం. జ్వరంతో వస్తే చాలు అన్ని రకాల పరీక్షలు రాసి అందినంత మేరకు కమిషన్ల రూపంలో దోచుకుంటున్నారు. సైలైన్ బాటిల్ పెట్టు..డబ్బులు కొట్టు అన్న విధంగా ఆర్ఎంపీలు వ్యవహరిస్తున్నారు. ఆర్ఎంపీలు మజాకా అన్న విధంగా వైద్యం కోసం వచ్చిన ..

2లో

# బెల్ట్ (ఎక్సైజ్).. దందా..!

- తెల్లవారుజామునే బెల్టుషాపులు, బార్ ఓపెన్
- క్వార్టర్ కు అదనంగా వసూలు
- ఎమ్మిగనూరు అంతటా 24/ 7 అందుబాటులో లిక్కర్
- భారీ లైసెన్స్ ఫీజుల వల్లే బెల్టు షాపులు
- కుంటి సాకులు చెబుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- తెరవెనుక ప్రయోజనాలే అసలు రహస్యం
- ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్న మందుబాబులు
- అక్రమార్కులకు అండగా ఆ అధికారి..!
- సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు సైతం బేఖాతరు



• వివరాలు 2లో



కల్తీ మద్యం, గంజాయి, అక్రమ మద్యం రవాణ, డాబాల్లో మద్య నిషేధం, బార్ సమయపాలన, బెల్టుషాపులను, మద్యం అధిక ధరలను అరికట్టాల్సిన అధికారులు వారు.. నిఖచ్చిగా పనిచేస్తూ బెల్టు షాపులు, అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన వారే తప్పుదోవ పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మందు బాబులకు అన్యాయం చేస్తూ.. అక్రమార్కుల(బెల్టు షాపులప) కు న్యాయం చేస్తూ ఎక్సైజ్ శాఖ వ్యవస్థకే మచ్చ తీసుకువస్తున్నారు కొంత మంది ఎక్సైజ్ శాఖ పోలీసులు. బెల్టు షాపులు నుంచి నెల నెలా వసూళ్ల దందా చేస్తూ ఎక్సైజ్ శాఖ మసకబారేలా కొంతమంది అవినీతి ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

**ఎమ్మిగనూరు,ప్రభాతవార్త :**

## మకర సంక్రాంతి వేళ పల్లెసీమల్లో వెల్లివిరిసిన..
# సంక్రాంతి హేళ..!

: బనగానపల్లెలో ఘనంగా సంక్రాంతి వేడుకలు
: అంగరంగవైభవంగా ముగిసిన స్వామివారి పార్వేట ఉత్సవం





**బనగానపల్లె జనవరి 16 ప్రభాతవార్త :**
తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి పండుగ సంబరాలను బనగానపల్లె మండలంలో గ్రామ గ్రామాన ఆయా గ్రామ ప్రజలు ఎంతో సంబరంగా జరుపు కున్నారు. మూడు రోజుల సంక్రాంతి పండుగ నేపథ్యంలో పల్లె పల్లె సీమల్లో సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి గురువారం మకర సంక్రాంతి పండుగ వేడుకలను ప్రజలు నూతన వస్త్రాలు ధరించి, తీపి వంటకాలు చేసుకుని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సాయంత్రం నూతన వస్త్రాలు గురించి గ్రామ దేవతల ఆలయాలకు వెళ్లి తమ ఇష్టదైవవాలను కొలుచుకుని పూజలు చేశారు. బనగానపల్లె లోని అవుకు మెట్ట వద్ద మారెమ్మ గుడికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతు సంఘం ఆధ్వర్యంలో కోట్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలు మేళ తాళాల మధ్య ఊరేగింపుగా గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక బోయపేటలోని బంగారమ్మ ఉత్సవ విగ్రహాన్ని స్థానిక ప్రజలు పల్లకిపై ఊరేగించి గ్రామోత్సవం జరిపారు. యాగంటి క్షేత్రంలో సంక్రాంతి శోఎర్రమల కొండల పర్వతసానువుల్లో స్వయంభుగా విగ్రహరూపన వెలసి భక్తులకు కొండంత అండగా ఉంటూ భక్తులకు తన ఆశీస్సులు అందించే యాగంటి శ్రీఉమామహేశ్వరస్వామి దంపతులు తామే స్వయంగా మాఘమాసంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ తానే స్వయంగా కొండ దిగిరావడం యాగంటి క్షేత్రం లో అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఎర్రమల కొండల్లో పర్వత సానువుల మధ్య వెలసి గర్భాలయంలో నిత్యమూ విశేష అలంకారాలతో, అభిషేకాలతో పూజలందుకునే...

• వివరాలు 2లో

# ఆదోని కోర్టు.. సంచలన తీర్పు..!

: 12 ఏళ్ల తర్వాత 7 మంది నిందితులకు జైలు శిక్ష.
: నకిలీ పిటీ వారెంట్‌తో మహేష్ అలియాజ్ నాని పలు కేసులలో నిందితుడు
: కానిస్టేబుల్, కోర్టు క్లర్క్‌కు 3 సంవత్సరాలు జైలు శిక్ష



**ఆదోని క్రైమ్ జనవరి 16 ప్రభాతవార్త :**
ఆదోని 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2013లో నమోదైన క్రైమ్ నంబర్ 125/13 కేసులో నిందితులకు ఆదోని 1వ జె ఎఫ్ సి ఎం కోర్టు ( 3 సం)జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులైన జగపతి మహేష్ నాని (ఏ1), శాంతరాజు (ఏ2), మధుసూధన్ (ఏ3), ముల్లా ఖాజా (ఏ4), సుంకి రెడ్డి (ఏ5), కృష్ణ (ఏ7) మరియు రఘునాథ్ (ఏ8) లపై మోసం, ఫోర్జరీ, ప్రభుత్వ అధికారుల అవతారమెత్తడం వంటి నేరాలు రుజువు కావడంతో, సెక్షన్ 417, 466, 471, 224, 170 ఆర్ /డబ్ల్యు 34 ఐ పి సి కింద వారిని దోషులుగా నిర్ధారిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నిందితులకు మూడు సంవత్సరాల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10 వేల రూ జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా 6నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి.శ్రీధర్ గ విచారణాధికారిగా వ్యవహరించి సాక్ష్యాధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. కాగా నిందితుల్లో ఒకరైన హనుమంతు (ఏ6) విచారణ కొనసాగుతుండగానే మరణించినట్లు కోర్టు పేర్కొంది.

## వాట్సాప్ స్టేటస్ పెట్టి.. వ్యక్తి ఆత్మహత్య..!



**ఆదోని క్రైమ్ జనవరి 16 ప్రభాతవార్త :**
ఆదోని పట్టణంలో ఒక కుటుంబం విషాద ఛాయలు అలముకున్నాయి. పట్టణంలోని బండి మెట్ ప్రాంతానికి చెందిన వెంకటేశ్ (42) అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాలు మేరకు.. వెంకటేశ్ గత కొంతకాలంగా బెంగళూరులో బేల్దార్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు రోజుల క్రితమే తన భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి సొంత ఊరైన ఆదోనికి వచ్చాడు. గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్ళిన వెంకటేశ్, "కుటుంబ కలహాల వల్లే తనువు చాలిస్తున్నా" అని వాట్సాప్ స్టేటస్ పెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# క్రీడలను.. క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

: రాజ్యసభ మాజీ సభ్యుడు టిజీ వెంకటేష్



**కర్నూలు సిటీ, జనవరి 16, ప్రభాతవార్త :**
ప్రతిభగల క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించడమే టిజీవి సంస్థల లక్ష్యమని రాజ్యసభ మాజీ సభ్యుడు టిజీ వెంకటేష్ అన్నారు. ఇటీవల ఆత్రేయపురంలో జరిగిన జాతీయస్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో టిజి వెంకటేష్ కర్నూలు బోటింగ్ క్లబ్ జట్టు పాల్గొని రెండవ స్థానం సాధించడంతో, శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న సమయంలో నగరవనం చెరువు అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. టీజీవి డ్రాగన్ బోట్ క్లబ్ క్రీడాకారులు మంచి ప్రతిభ చూపి జాతీయస్థాయిలో రాణించడం శుభ పరిణామం అన్నారు. జట్టు సభ్యులందరికీ స్పోర్ట్స్ కిట్లను, బహుమతులను టీజీవి సంస్థల నుండి అందిస్తానని ప్రకటించారు. చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో అంకితభావంతో సాధన చేసి క్రీడా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ వాటర్ స్పోర్ట్స్ శిక్షకుడు చంద్రశేఖర్, రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ శెట్టి, ఉపాధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ


: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి





**ఆత్మకూరు జనవరి 16 ప్రభాతవార్త :**
తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీక అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. గురువారం డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మురముళ్ళ గ్రామంలో జరిగిన సంక్రాంతి సంబరాలకు స్థానిక ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుబ్బరాజు, అమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే ఆనందరావు లతో కలిసి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు ప్రజలు, సంక్రాంతి సంబరాల నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. సంక్రాంతి అంటే పండుగ మాత్రమే కాదు... తెలుగువారి ఆత్మగౌరవానికి, ఐక్యతకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. మన మూలాలను గుర్తు చేసుకునే ఈ పండుగను మీ అందరి మధ్య జరుపుకోవడం ఆనందంగా, సంతోషంగా ఉందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తెలుగువారు తమ మాతృభాషను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదే. ఆ సంస్కృతి బతికేలా, గ్రామీణ జీవనం బాగుపడేలా నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంప్రదాయాలకూ సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి సేవలో.. కోనసీమ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి వశిష్ఠ గోదావరి తీరాన వెలసిన అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారికి దర్శించుకున్నారు. అంతకు ముందు క్షేత్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే బుడ్డా కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట కేసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, నాయకులు అన్నారపు శేషిరెడ్డి, వై.యుగంధర్ రెడ్డి తదితరులున్నారు.

# మహిళా దొంగల.. అరెస్ట్



**కర్నూలు జనవరి16 ప్రభాతవార్త ప్రతినిధి :**
నవంబర్ 30వ తేదీన కర్నూల్ ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్‌లో కోయిలకుంట్ల కు చెందిన శారదా అనే మహిళ తన భర్త తో కలిసి హైదరాబాద్ నుండి కర్నూల్ కి వచ్చి, కోయిలకుంట్లకి వెళ్ళడానికి బస్సు కోసం వేచి ఉండగా, ప్రయాణీకుల లాగా ఇద్దరు మహిళలు బురఖాలు ధరించి ఫిర్యాది బస్సు ఎక్కుతున్న సమయంలో ఆఇద్దరు మహిళలు ఆమెను సమీపించి అందులో ఒకరు ప్రయణీకులను బస్సు ఎక్కకుండా ఫూట్ బోర్డు మీద నిలబడి కాసేపు అక్కడే నిల్చొనగా, మరో మహిళ ఫిర్యాది బాగ్ నందు ఉంచిన వాలెట్ ను, అందులోని 9 తులాల బంగారు నగలను చాకచక్యంగా దొంగలించుకొని ఇద్దరు అక్కడినుండి నుండి పరారు అయ్యారు...సదరు శారదా గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరచుకొని, అందుబాటులో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ల ఆధారంగా సదరు మహిళలు ఎవరనే విషయంగా తమిళనాడు, కర్ణాటక, విజయవాడ, విశాఖపట్నం లకు సిబ్బంది ని పంపి విచారించడం జరిగింది.. అయితే వారి గురించి సరైన ఆచూకి లభించలేదు.. సంక్రాంతి సందర్భంగా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా దొంగతనాలు నిరోధించడానికి నాల్గవ పట్టణ స్టాఫ్ ని కొందరిని మఫ్టీ లో ఉంచడం జరిగింది.. మొన్నటి రోజున ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా బస్సు స్టాండ్ నందు తిరుగుతుండగా నాల్గవ పట్టణ సిబ్బంది సుబ్బారాయుడు, ఈశ్వర్, మురళీధర్ మరియు జీనస్ లు వారిని మహిళా పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్ కి తీసుకుని వచ్చి, హాజరు పరచగా, విచారణలో భాగంగా వారు 1) రోజీసుల్తానా తండ్రిపేరు షేక్ మహబూబ్, వయస్సు : 45 సం 2)షేక్ రఫీకా, వీరి ఇద్దరిదీ అకోల జిల్లా కేంద్రం, మహారాష్ట్ర గా గుర్తించడం జరిగింది..అకోలా పోలీస్ వారితో విచారించుకొగా వీరు పడువు వృత్తి చేస్తూ, అప్పుడప్పుడు ఇలాంటి దొంగతనాలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది.. గత సంవత్సరం జనవరి నెలలో వీరి పై మహారాష్ట్ర లోని ఔరాంగాబాద్‌లోనూ బాగ్ లిఫ్టింగ్ దొంగతనం కేసులు నమోదు అయ్యాయి.. చోరీ సొత్తు గురించి విచారించగ హైదరాబాద్ లోని చార్మినార్ ప్రాంతానికి చెందిన ఒకవ్యక్తికి విక్రయించినట్టుగా తెలియ వచ్చింది.. సదరు చోరీ సొత్తు రికవరీ గురించి ఒక ఎస్ ఐ సహా సిబ్బందిని హైదరాబాద్‌కి పమోయించడం జరిగింది.. ఈరోజున సదరు మహిళలను అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ వారి ముంది హాజరు పరచగా వారిని రిమాండ్ కి ఆదేశించారు

## అప్పుల బాధతో..
# కౌలు రైతు ఆత్మహత్య..!



**గోనెగండ్ల జనవరి 16 ప్రభాతవార్త :**
పొలంలో వేసిన పంటలు పండక, పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు ఒక వైపు, కూతుళ్ళ పెళ్ళిళ్ల కోసం తెచ్చిన అప్పులు మరోవైపు భారమై అప్పులు ఎలా తీర్చాలో తెలియక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం చోటుచేసుకుంది. గోనెగండ్ల గ్రామానికి చెందిన ముల్లా జైనద్దీన్(51) అనే రైతు కు నలుగురు కూతుళ్లు. ముగ్గురు కూతుళ్లకు పెళ్లిళ్లు చేశాడు. ముగ్గురు పెళ్లిళ్ల కోసం సుమారు రూ.7.50 లక్షల రూపాయలు అప్పు చేశాడు. నాల్గవ కూతురు మానసిక వికలాంగురాలు. ముగ్గురు కూతుళ్ళ పెళ్లిళ్ల కోసం చేసిన అప్పులు తీర్చడం కోసం తనకున్న ఒక ఎకరా 25 సెంట్ల పొలమును అమ్మి కొంత అప్పును తీర్చాడు. మిగతా అప్పులు తీర్చడానికి రెండు ఎకరాల పొలమును కౌలుకు తీసుకొని గత సంవత్సరం మినుములు పంట పండించగా ఆశించినంత పండకపోవడం, ఈ సంవత్సరం మొక్కజొన్న పంట వేశాడు ఇంకా పంట చేతికి రావాల్సి ఉంది. అయితే పెట్టుబడికి తెచ్చిన అప్పు వడ్డీల భారం ఎక్కువ అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర ఆందోళన చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య నూరాన్ బి ఈ చిన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అంతరాష్ట్రస్థాయి 6పళ్ళ వృషభరాజుమల బలప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఏ జయసూర్య

: ప్రథమ స్థానంలో నిలిచిన వెంకటగిరి వృషభరాజములు



**పగిడ్యాల, జనవరి 16, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలిసిన శ్రీకాశీవిశ్వేశ్వర, శ్రీనందీశ్వర స్వాములవారల సంక్రాంతి తిరుణాల సందర్భంగా శుక్రవారం ఎంఎల్ఏ గిత్త జయసూర్య అంతరాష్ట్ర స్థాయి 6 పళ్ళ వృషభరాజముల బలప్రదర్శన పోటీలను ప్రారంభించారు. ఈపోటీలలో 12జతల వృషభరాజములు పాల్గొన్నాయి. 15 నిముషాలలో కర్నూలు జిల్లా వెంకటగిరికి చెందిన శశాంక్ శ్రేయ వృషభరాజములు 4356.9 అడుగుల దూరం బండను లాగి ప్రథమస్థానంలో నిలిచాయి. 2వ స్థానంలో నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం యం.బూనుదు చెందిన వృషభరాజములు 3886 అడుగుల దూరం లాగి 2వ స్థానాన్ని కైవసం చేసుకొన్నాయి. నంద్యా జిల్లా దొర్నిపాడు మండలం బత్తుల మనోహర్‌యాదవ్‌కు చెందిన వృషభ రాజములు 3737.8 అడుగుల దూరం లాగి 3వ స్థానంలో నిలిచాయి. కాకనూరు నార్ల నాగేశ్వరెడ్డి, వి.మనోహర్‌రెడ్డికి చెందిన చెందిన వృషభ రాజములు 3669.3అడుగుల దూరం లాగి 4వ స్థానంలో నిలిచాయి.నంద్యాల జిల్లా పెద్దకొట్టాలకు చెందిన బి.జనార్ధనరెడ్డి వృషభరాజములు3583.7 అడుగుల దూరం లాగాయి, 5వ స్థానంలో నిలిచాయి. నంద్యా జిల్లా మిడుతూరు మండలం శ్రీమతి శ్రీవాణికి చెందిన వృషభరాజములు 3414 అడుగులదూరం లాగాయి 6వస్థానాన్ని కైవసం చేసుకున్నాయి. నంద్యాల జిల్లా బంగారాల చంద్రమోహన్‌రెడ్డి, మిడుతూరు మండలం చింతల పల్లి వేల్పుల ఇజ్రాయిల్ కి చెందిన వృషభ రాజములు 3254 అడుగుల దూరం లాగి 7వ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా వేంపెంటకు చెందిన రమణారెడ్డి వృషభరాజములు 3003.10 అడుగులదూరం లాగి 8వస్థానంలో నిలిచాయి.1వ బహుమతి రూ.50వేలు,2వ బహుమతి రూ. 40వేలు, 3వ బహుమతి రూ. 30వేలు, 4వ బహుమతి రూ. 20వేలు 5వ బహుమతి రూ.10వేలు, 6వబహుమతి రూ.6వేలు, 7వ బహుమతి రూ. 5వేలు, 8వ బహుమతి రూ. 4వేలు మిగతా వృషభరాజముల యజమానులకు దాతలు ప్రోత్సహక బహు మతులను నిర్వాహకులు అందజేశారు. సర్పంచ్ పిట్టల శేషమ్మ, నందికొట్కూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు శ్రీనివాసలు నాయుడు, డాక్టర్ శ్రీనివాసులు, యర్రం వెంకటరెడ్డి, బళ్ళారి శ్రీనివాసులు నాయుడు, బాలీశ్వరగౌడు, మిద్దెబాబు, తెలుగు వెంకటేశ్వర్లు, అల్లీహుశేన్, మిద్దె శ్రీనివాసులు, సుభాన్‌భాష, రఫీ, వ్యాఖ్యాతలుగా వాడాల రామనాయుడు, లంకాల మాడల శివ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి



**దేవనకొండ, జనవరి 16, ప్రభాతవార్త;** సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 18న ఖమ్మం నగరంలో నిర్వహించబోతున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక దేవనకొండ పట్టణంలో సీపీఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ శతాబ్ది ఉత్సవాలను వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి తరలిరావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో రైతులకు, కార్మికులకు, కర్షకులకు, వ్యవసాయ కూఈలకు, కొత్త చట్టాలు తీసుకొచ్చి ప్రైవేట్ కార్పొరేట్లకు వత్తాసు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ బహిరంగ సభ భవిష్యత్ ఉద్యమాలకు వేదిక కానున్నదని పిలుపునిచ్చారు. కావునా ఖమ్మం నగరంలో ఈనెల 18న జరిగే భారీ బహిరంగ సభకు దేవనకొండ మండలం నుంచి రైతులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎగిసె ధరల మంటలు.. వెలసె పిండి వంటలు..



**ఆత్మకూరు, జనవరి 16, ప్రభాతవార్త :** దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ పదేళ్ళ బీజేపీ మోడీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోయాయని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాజశేఖర్, మహిళా సంఘం నాయకురాలు దాసమ్మ, మీనాక్షమ్మ సి ఐ టి యు ఉపాధ్యక్షులు ఏ. రణధీర్, పట్టణ కార్యదర్శి డి. రామ్ నాయక్, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి షైక్ ఇస్మాయిల్, పట్టణ పౌర సమాఖ్య నాయకులు ఏ.సురేంద్ర లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని వీరభద్ర ఏరియా, ఏకలవ్య నగర్,లలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, డి వై ఎఫ్ ఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సి ఐ టి యు, వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో పద్మావతి హై స్కూల్, స్నేహ స్టడీ సర్కిల్, స్పేస్ కంప్యూటర్ల వారి సహకారంతో ముగ్గుల పోటీలు, చిన్నారులకు రన్నింగ్ రేస్,కబడ్డీ, మహిళలకు మ్యూజికల్ చైర్, స్పూన్ నిమ్మకాయ పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. వీరభద్ర ఏరియా లో మ్యూజికల్ చైర్ మొదటి బహుమతి ఉమాదేవి, రెండవ బహుమతి భార్గవి, మూడవ బహుమతి లీత్య, అక్షయ, లలిత, స్పూన్ లెమన్ మొదటి బహుమతి సునీత, రెండవ బహుమతి తనూజ, మూడవ బహుమతి అరుణ,ఏకలవ్య నగర్ లోముగ్గుల పోటీలలో మొదటి బహుమతి శిరీష, రెండవ బహుమతి వేదశ్రుతి, మూడవ బహుమతి అఖిల, మ్యూజికల్ చైర్ మొదటి బహుమతి మోనిక, రెండవ బహుమతి మాధవి, మూడవ బహహుమతి యామిని, కీర్తన, చిట్టి లు గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయి, ఉపాధి పోయింది, నిజ వేతనాలు పడిపోయాయి, వ్యవసాయం మరింత సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రైతుల పండుగ వెలవెలపోయింది, రైతన్నలు రోడ్డెక్కి పోరాటంలో నెలకొరుగుతున్నారు. పండుగల సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు.ఈ ముగ్గులపోటీలకు బహుమతులు స్పాన్సర్ చేసిన స్పేస్ కంప్యూటర్, స్నేహ స్టడీ సర్కిల్ నిర్వాహకులు నూర్ బాషా గారికి, పద్మావతి స్కూల్ డైరెక్టర్ ఆశ మేడం గారికి, ముగ్గుల పోటీలకు జడ్జిలుగా వ్యవహరించిన రాధమ్మ వారందరికి ఆటలపోటీల నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీలలో వందమంది పాల్గొనడం జరిగింది. ప్రజా సంఘాల నాయకులుస్వర్ణ, శేషమ్మ, రమణ, రాజు, తో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పెరవలిలో అయ్యప్పస్వాముల ఇరుముడి మహోత్సవం



**మద్దికెర, జనవరి 16, ప్రభాతవార్త;** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో 41 రోజులు కఠిన దీక్ష పూర్తి చేసుకుని శబరిమల అయ్యప్పను దర్శించుకోవడానికి గురుస్వామి కుంకా రవి ఆధ్వర్యంలో అయ్యప్పమాలదారులు ఇరుముడి కట్టుకుని శబరి యాత్రకు బయలుదేరారు.అయ్యప్పమాలధారులు, బంధుమిత్రులతో ఉదయం పెరవలి శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో ఇరుముడి కట్టుకుని స్వామియే శరణమయ్యప్ప అనే నామ మంత్రంతో ఆలయమంతా దద్దరిల్లింది. గ్రామపెద్దలు పారా ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ పోతుల పురుషోత్తంచౌదరి, గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర సతీమణి, ఆలయ చైర్మన్ పారా రవి, మాలధారులకు నమస్కరించి పళ్లు, ఫలహారాలను వితరణ చేశారు. ఈడిగ దస్తగిరిగౌడ్ అన్నదానం ఏర్పాటు చేశారు.

## యాగంటి దేవస్థానముకు 10000 విరాళం



**బనగానపల్లె, జనవరి 16, ప్రభాతవార్త :** మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు కర్నూలు వాస్తవ్యులు టి.కృష్ణమోహన శర్మ గారి దంపతులు శుక్రవారం పదివేల రూపాయలు చందాను ఆలయ సిబ్బంది రమేష్ బాబుకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ సత్యనారాయణ శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవేంద్ర శర్మ రాఘవేంద్ర శర్మ లోకనాథ్ శర్మ ప్రవీణ్ శర్మ ఆలయ సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నకేశవస్వామి గ్రామోత్సవం



**సంజామల, జనవరి 16, ప్రభాతవార్త:** మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముదిగేడు గ్రామంలో చెన్నకేశవస్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామపెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం పారువేట కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం స్వామివారిని వీధి వీధిలో ఊరేగిస్తు స్వామివారిని స్మరించుకుంటూ డప్పువాయిద్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాచన రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ అరుణమ్మ, ఉప సర్పంచ్ బాష, టీడీపీ నాయకులు ముడియం రాజగోపాల్‌రెడ్డి, పెద్ద దస్తగిరి, ముడియం దర్శన్‌రెడ్డి, సోమల రామిరెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వహిందూ పరిషత్, సామాజిక సమరసత దివస్



**కర్నూలు విద్య, జనవరి 16, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి విభాగ్ కన్వీనర్ శ్రీమతి మాళిగి పావని ఆధ్వర్యంలో శ్రీసద్గురు త్యాగరాజు సీతారామాలయం హరిచంద్ర శరిన్ కర్నూలు సాయంత్రం విజ్ఞాన వికాస్ బాలసంస్కార కేంద్రం పిల్లకు సామాజిక సమరసత అవసరం. సామాజిక సమరసతను పాటించిన శ్రీరాముడు, శ్రీకృష్ణుడికి గురించి వివరించడం జరిగిందని పావని తెలియజేశారు. అనంతరం పీడ నివారణ కోసం ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు దేవుడికి వేసిన రేగిపండ్లు, చెరకు ముక్కలు అభిషేకించడం జరిగింది. అలాగే అందరికి నువ్వులు, బెల్లం, పప్పులు, బుడ్డలు, ఎండు గొబ్బరి కలిపిన ప్రసాదం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న చిన్నారులు హారిక ప్రథమ, ప్రభ ద్వితీయ, మేఘనకు తృతీయ బహుమతులు ఇవ్వబడ్డాయి. ఈకార్యక్రమంలో అనంత అభిరాం, చిట్టర్స్ ఆధ్వర్యంలో ఈశ్వర్, మహాలక్ష్మి, ఉమా జయమ్మ, కవిత హేమలత, అరుణ, సోమేశ్వరీ భార్గవి, మంజుల, రాజేశ్వరీ, పుల్లమ్మ, రమణతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తాం..

: రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, జనవరి 16, ప్రభాతవార్త:** ప్రతిభగల క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించడమే టీజీవి సంస్థల లక్ష్యమని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. ఇటీవల అత్రేయపురంలో జరిగిన జాతీస్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో టీజీ వెంకటేష్ కర్నూలు బోటింగ్ క్లబ్ జట్టు పాల్గొని రెండవస్థానం సాధించడంతో శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న సమయంలో నగరవనం చెరువు అభివృద్ధికి కృషిచేసినట్లు తెలిపారు. టీజీవి డ్రాగన్ బోట్‌క్లబ్ క్రీడాకారులు మంచి ప్రతిభచూపి జాతీయస్థాయిలో రాణించడం శుభపరిణామం అన్నారు. జట్టు సభ్యులందరికి స్పోర్ట్స్ కిట్లను, బహుమతులను టీజీవి సంస్థల నుండి అందిస్తానని ప్రకటించారు. చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో అంకితభావంతో సాధన చేసి క్రీడా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. డిఎస్సీ వాటర్ స్పోర్ట్స్ శిక్షకుడు చంద్రశేఖర్, రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ శెట్టి, ఉపాధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర కాలనీలో సంక్రాంతి సంధర్భంగా ముగ్గుల పోటీలు



**ఆలూరు,జనవరి 16,ప్రభాతవార్త:** పట్టణంలోని సిద్దేశ్వర కాలనీలో మకర సంక్రాంతి పండుగ సంధర్భంగా రైతు సంఘం, సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హానుమంతు,మండల కార్యదర్శి ఈరన్న, షాకీర్, వ్యవసాయ కార్మీక సంఘం మండల నాయకులు కృష్ణ, ఐద్వా నాయకురాలు రత్నమ్మ, మహేశ్వరి, రాధమ్మ, సరస్వతి,పాల్గొని మాట్లాడుతు నేడు దేశంలో ప్రజల మధ్య ఐక్యతకు విఘాతం కలుగుతున్నదని ఇలాంటి తరుణంలో ప్రజల మధ్య ముఖ్యంగా మహిళల ఐక్యత తీసుకురావడానికి ఇలాంటి ఆటల పాటలు మహిళ మైత్రికి బాటలు అనే నినాదంతో గత 46 సంవత్సరాల నుండి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎవరి ఇంట్లో వారు కాకుండా కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా కలిసి మెలిసి సంక్రాంతి సంభరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. యువత డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కాలాన్ని వృధా చేసుకోకుండా మంచి మార్గాలను ఎన్నుకొని మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు సూచించారు. అనంతరం పోటీలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఈరన్న, దుర్గప్ప, లక్ష్మి, చిట్టెమ్మ, స్వాతి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పీరుసాహెబ్‌పేట గ్రామంలో సంక్రాంతి సంభరాలు



**మిడుతూరు, జనవరి 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పీరుసాహెబ్‌పేట గ్రామంలో విజయడైరీ సహాకార సంఘం చైర్మన్ ఇమకంటి విష్ణువర్దన్‌రెడ్డి, డైరెక్టర్ల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంభరాలు అంబరాన్ని అంటాయి. మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు గ్రామంలో సంక్రాంతి పండుగను అందరు కలిసి మెలిసి సంభరాలు చేసుకోవడం సంతోషకరమని, పాల రైతులే గ్రామనికి అసలైన బలం, వారి కష్టాన్ని గుర్తించి గౌరిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం గర్వకారణమని ఆయన తెలిపారు. పాల రైతులకు స్టీల్ టిఫిన్ బాక్స్‌లను అందజేశారు. టిడిపిబూత్ కన్వీనర్ దేరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి,టిడిపి గ్రామ అధ్యక్షుడు మర్రికుంట మహేశ్వర్‌రెడ్డి,కుంచపుల్లారెడ్డి, ఇడుమగంటి రమేష్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,పాలడైరీ అధికారి షేక్ హుస్సేన్‌మియ్య, మౌలాలి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## పరుగు పందెం పోటీలు

**రుద్రవరం, జనవరి 16, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంలో వెలసిన శ్రీభాస్కర నందీశ్వరస్వామి మరియు శ్రీరమా సత్యనారాయణస్వామి వార్ల పార్వేట ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులకు పరుగు పందెం పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. రెండు విడతలుగా జరిగిన ఈ పోటీల్లో మొదటి విడతలో 11 మంది పాల్గొనగా, బోయలకుంట్ల ప్రతాప్ విజేతగా నిలిచి ప్రశంసలు అనంతరం జరిగిన రెండవ విడత పందెంలో 11 మంది పోటీపడగా పోలా నందు వేగంగా పరిగెత్తి విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా విజేతలకు ఆలయ కమిటీ వారు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిని శ్రీభాస్కరనందీశ్వరస్వామి దేవస్థానం తరుపున, రెండవ బహుమతి శ్రీరమా సత్యనారాయణస్వామి దేవస్థానం తరుపున అందజేశారు. ఈఉత్సవంలో ఆలయ నిర్వాహకులు ఏరువాకిష్టమూర్తి, గంగిశెట్టి రమేష్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేద్దాం



**మహానంది, జనవరి 16, ప్రభాతవార్త:** ఖమ్మంలో జరిగే శతజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మహానంది మండల సిపిఐ కార్యదర్శి సామేలు, రైతు సంఘం కార్యదర్శి రాజులు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని అబ్బీపురం చెంచు కాలనీలో సిపిఐ సభ్యత్వాన్ని రెన్యువల్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల హక్కులు కాపాడేందుకు సిపిఐ పార్టీ పుట్టుకొచ్చిందన్నారు. వందసంవత్సరాలు పూర్తియిన సందర్భంగా జరుపుతున్న శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026



**కర్నూలు మున్సిపల్, జనవరి 16, ప్రభాతవార్త:** ఈనెల 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మసోత్సవాల సందర్భంగా ఎస్ శాంతకుమారి, ఉపరవాణా కమిషనర్ కర్నూలు వారి అదేశాల మేరకు బస్సులను తనిఖీచేశారు. బస్సుకుసంబంధించిన అన్ని వాలిడ్ పత్రాలు, ఫిట్నెస్ సర్టిఫికెట్స్ మరియు భద్రతా ప్రమాణాలు అనగా ఎమర్జెన్సీ ఎక్స్ఇటూ, ఫైర్ ఎక్స్టింగుషర్స్, సేఫ్టీహ్యామర్, ఫస్ట్ ఎయిడ్ కిట్ పరిశీలించారు. బస్సులో పేలుడు పదార్థాలు మరియు కమర్షియల్ సామాన్లుతీసుకొని వెళ్తున్నారాఅని తనిఖీచేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అధిక రద్దీ కారణంగా అధిక టిక్కెట్ ధరలు ప్యాసింజర్లపై వసూలు చేస్తున్నారా అని తనిఖీచేశారు. నిబంధనలు అతిక్రమించిన బస్సులపై కేసులు రాసి జరిమానా విధించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ నాగరాజు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాండురంగడి పారువేటలో మాలలదే తొలిపూజ



**కోవెలకుంట్ల, జనవరి 16,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగును పురస్కరించుకుని కోవెలకుంట్ల పాండురంగ స్వామి పారువేటకు బయలుదేరి సోదరదిన్నెకు చేరగా అక్కడ మాలలు తొలిపూజ చేశారు.కోవెలకుంట్ల అలయం నుండి పారువేటకు బయలు దేరి సోదరదిన్నెకు చేరుకోగా మాల సామాజిక వర్గానికి చెందిన గ్రామస్తులు అంగరంగ వైభవముగా స్వామికి స్వాగతము పలికి పూజలు చేశారు. ఈకార్యక్రమంలో చిన్నపిల్లలు పొర్లుదండాలతో స్వామి అమ్వానించారు. తరతరాలుగా సోదరదిన్నె గ్రామంలో పాండురంగ విఠలేశ్వరస్వామి పార్వేట ఉత్సవంలో మాలలే మొదటిగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించడము గ్రామంలో విశేషము ఈ పూజ కార్యక్రమాన్ని తరతరాలుగా సంగు, మరియు తారుపతికుటుంబ వారసులు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరము సంగు తిరుపతి కుటుంబాలకు చెందిన తిరుపతి బాలనరసింహుడు సంగు అరుణ(వెంకటేశ్) అద్వర్యంలో పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా చేసుకున్నారు.

## మకర సంక్రాంతి వేళ పల్లెసీమల్లో వెల్లివిరిసిన.. సంక్రాంతి హేళ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** శ్రీ ఉమామహేశ్వరస్వామి దంపతులు మకర సంక్రాంతి రోజున ఉత్సవమూర్తుల రూపంలో గురువారం కొండదిగి వచ్చారు. మాఘ మాసంలో మహా శివరాత్రి పండుగ రోజున జరిగే శివపార్వతుల కల్యాణం తిలకించేందుకు తమను నిత్యము ఆరాధించే పాతపాడు, మీరాపురం, సాదుకొట్టం, యాగంటిపల్లె, మాదాసుపల్లె గ్రామాల ప్రజలను పెళ్లికి ఆహ్వానిస్తూ ప్రతియేటా పార్వేటగా పల్లకిలో ఆయా గ్రామాలకు వెళ్లడం శతాబ్దాలుగా సంప్రదాయంగా వస్తోంది. మకర సంక్రాంతి రోజు వేకువజామున గర్భగుడిలో స్వయంభూగా విగ్రహరూపంలో వెలసిన శ్రీ స్వామివారికి ప్రత్యేకఅభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం ఆలయంలోని ఉత్సవమూర్తులను విశేష అలంకరణచేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేస్తారు. ఆలయ ఈవో ,సహాయ కమిషనర్ డి, పాండురంగారెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో అలయ పూజారులు మహేష్ శర్మ, చిరంజీవి శర్మ,దేవేంద్ర శర్మ, రాఘవేంద్రశర్మలు స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. పూజలనతరం పార్వేటలో భాగంగా పల్లకిని పాతపాడు, మీరాపురం, యాగంటిపల్లె మాదాసుపల్లె, సాదుకొట్టం గ్రామాల ప్రజలు, భక్తులు మంగళవాయిద్యాలతో కొండపై నుంచి కిందకుతీసుక వచ్చి కాలినడకన మూడు కిలోమీటర్ల దూరంలోని పాతపాడు వరకు తీసుకవచ్చారు. మధ్యాహ్నం పాతపాడు చేరుకున్న ఉత్సవమూర్తులు కొలువైన పల్లకిని పాతపాడు గ్రామస్తులు ఎదురేగి స్వాగతం పలికి ,పల్లకిని తాము అందిపుచ్చుకుని భక్తుల పూజలకు గ్రామ నడిబొడ్డున ఉన్న పెద్ద అరుగు వేదికపై ఉంచి పూజలు చేశారు. అనంతరము ఉత్సవమూర్తుల పల్లకిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు చేశారు. రెండురోజుల పార్వేట ముగించుకుని స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకి మళ్ళీ యాగంటి క్షేత్రానికి చేరుకోవడంతో పార్వేట కార్యక్రమం ముగిసింది..

## అరకొర.. వైద్య పరిజ్ఞానం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ఆర్ఎంపిలు హవా నడిపిస్తున్నారు. గతంలో ఆర్ఎంపీల వైద్యం వికటించి మృతి చెందిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. పరిస్థితులు విషమించిన తర్వాత కర్నూల్ కు పంపి చేతులు దులుపు కుంటున్నారు.ఎంబిబిఎస్ చదివిన వారి వైద్యం పనికిరాని వైద్యంగా ఎటువంటి వైద్య పరిజ్ఞానం లేని ఆర్ఎంపిలు చేస్తున్న వైద్యంపై ప్రజలకు నమ్మకం పెరుగుతున్న పరిస్థితులు భవిష్యత్తులో ప్రజల ప్రాణాలకు సంకటంగా మారే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని మేధావులు చెబుతున్నారు. ఆర్ఎంపీలు సైలెన్ బాటిల్ పెట్టి మూడు వేల వరకు దోచుకుంటున్నారనే వాదనలు ఉన్నాయి. పేషెంట్లను భయపెడుతూ వచ్చిరాని వైద్యంతో ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ప్రజలు వాపోతున్నారు.. దాదాపు పట్టణంలో ఉన్న 15 మంది ఆర్ఎంపీలలో ఒక్కరికి కూడ సరైన పత్రాలు లేవని, విచ్చలవిడిగా వైద్యం అందిస్తున్నారని ప్రజలు వాపోయారు.మండలంలో ప్రతి పల్లెలలో ఉన్న ఆర్ఎంపీలు యాంటీబ్యాటిక్ డోస్ అధికంగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు వచ్చి రాని వైద్యసేవలు చేస్తూ నిలువు దోపిడి చేస్తున్న ఆర్ఎంపీలపై జిల్లా వైద్య అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వైద్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి అర్హత లేని ఆర్ఎంపీలపై కేసులను నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## బెల్ట్ (ఎక్సైజ్).. దందా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత కొద్ది రోజుల క్రితమే రాష్ట్రమంతటా బెల్టు షాపులు లేకుండా చూడాలని స్పష్టంగా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాలు మనం అమలు చేసేదేంది అనుకున్నారో ఏమో ఎమ్మిగనూరు ఎక్సైజ్ శాఖ అధికారులు బాహాటంగానే బెల్టు షాపులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. ఎమ్మిగనూరు అంతటా 24/7 బెల్టు షాపులు మందుబాబులకు నిత్యం మద్యం అందిస్తూ మూడు క్వార్టర్లు.. ఆరు ఫుల్లులుగా వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నాయి. క్వార్టర్ బాటిలు అదనంగా వసూలు చేస్తూ మందుబాబులను దోచుకుంటున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేయాల్సిన ఎక్సైజ్ శాఖ మద్యం దుకాణాల వారికి వత్తాసు పలుకుతూ భారీ లైసెన్స్ ఫీజుల వల్ల బెల్టు షాపులు తప్పడం లేదంటూ కుంటి సాకులు చెబుతోందనే ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారుల నుంచి క్రింది స్థాయి సిబ్బంది వరకు భారీగా అందుతున్న ప్రయోజనాలే వారి మోనం వెనుక ప్రధాన కారణమని సమాచారం. ఎమ్మిగనూరు లో అర్ధరాత్రి మంచినీళ్లు చిక్కుతాయో.. లేదో తెలియదు కానీ మద్యం మాత్రం ఎమ్మిగనూరు అంతటా 24 గంటలు అందుబాటులో ఉంటోంది. దీంతో మద్యం ప్రియులు 24 గంటలు మద్యం సేవిస్తూ ఇటు ఆర్థికంగా.. అటు ఆరోగ్యపరంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు కూడా రోజురోజుకూ దిగజారిపోతుండడం వెనుక ప్రధాన కారణం బెల్టు షాపులే అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ మద్యం షాపులకు అనుబంధంగా నడుస్తున్న బెల్టు దుకాణా లతో పాటు బార్ కు అనుబంధంగా కూడా బెల్టు షాపులు నడుస్తున్నాయి. పట్టణంలోని మద్యం దుకాణాల పక్కనే ఇవి కూల్డ్రింక్ షాపుల రూపంలో నడుస్తుండడం గమనార్హం.. కొన్ని మద్యం దుకాణా ల్లో అయితే దుకాణానికి వెనుక భాగాన అనుసందానంగా ఉన్న మరో షట్టర్ను తెరిచి బహిరంగంగానే 24 గంటలు మద్యం విక్రయాలు సాగిస్తూ ఒక్కో క్వార్టర్ బాటిల్ పై అదనంగా వసూలు చేస్తున్న ఈ బెల్టు షాపులు మూడు క్వార్ట ర్లు.. ఆరు ఫుల్లులుగా తమ వ్యాపారాన్ని జోరుగా సాగుతున్నాయి. బెల్టుషాపుల వద్దకే మద్యం డెలివరీ..! వ్యాపారంలో పోటీ పెరగడంతో మందుబాబులను ఆక ర్షించేందుకు మద్యం దుకాణాలు వివిధ రకాలుగా పోటీపడు తున్నాయి. ఇందులో భాగంగా తమ అమ్మకాలు పెంచుకునేందుకు బెల్టు షాపులు ఎక్కడైతే నిర్వహిస్తారో అక్కడికే నేరుగా సంబంధిత మద్యం దుకాణాల యజమానులు మద్యాన్ని అంద జేస్తున్నట్లు సమాచారం. గతంలో బెల్టు షాపులు నడిచినా అనధికారికంగా నడిచేవి. బెల్టు షాపుల యజమానులు బ్రాందీ షాపుల వద్దకు వెళ్లి ఒక క్వార్టర్ లేదా రెండు క్వార్టర్ లను తెచ్చుకుని అమ్ముకునేవారు. అవి అయిపోతే తదుపరి రోజు వరకు ఆగి తెచ్చుకోవడం జరిగేది. ఇదంతా కూడా భయం భయంగానే చేసేవారు. అయితే ఇప్పు బెల్టు షాపులు పేరుకు అనధికారికమే కానీ.. మద్యం షాపుల కన్నా కూడా అధికారికంగా అమ్మకాలు సాగిస్తున్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. దీంతో గ్రామగ్రామాన, ప్రతి కాలనీలోనూ, వాడలోనూ మద్యం అందుబాటులోకి రావడం తో మద్యం ప్రియులు నిత్యం మద్యం సేవించి మత్తులోనే తూ లుతూ కుటుంబాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండడంతో ఆయా కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా రోజురోజుకు దిగజారిపోతుంది. అదేవిధంగా మద్యం ప్రియుల ఆరోగ్యం కూడా నాశనం అయిపోతుండడం గమనార్హం.. బెల్టు (ఎక్సైజ్) దందా.!ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. నూతన విధానం అమల్లోకి వచ్చి మద్యం దుకాణాలు ఏర్పాటైన రెండు నెలల్లోనే ఎక్సైజ్ శాఖ అధికారులు అక్ర మాలకు తెరలేపినట్లు విమర్శలు ఉన్నాయి. ఎమ్మిగనూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఇద్దరు అవినీతి అధికారులు భారీగా వసూళ్లకు పాల్పడిన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అవినీతి అధికారుల పై ఇప్పటికే పలు అవినీతి ఆరోపణల ఫిర్యాదు లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు చేరినట్లు సమాచారం. దీంతో ఇక్కడి నుంచి వెళ్లిపోయేలోపు అందినకాడికి తీసుకోవాలన్న తాపత్రయంతో ఉన్నట్లు సమాచారం. ప్రతి మద్యం దుకాణం, బార్ అండ్ రెస్టారెంట్ నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి తనకు అందించాలని సిబ్బందికి అనధికారికంగా హుకుం జారీ చేసినట్లు తెలిసింది. అయితే దీనికి ఏళ్ల తరబడి ఉన్న సీనియర్ కానిస్టేబుల్ తలూపగా, మిగతా అధికారులు అయిష్టంగానే ఉన్నట్లు తెలిసింది. ఆ కానిస్టేబుల్ మద్యం వ్యాపారుల వద్దకు వెళ్లి జాతర పేరిట భారీగా వసూళ్లకు పాల్పడిన్నట్లు సమాచారం. ఇప్పటికే మద్యం అమ్మకాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని, కనీస లాభాలు కూడా రావడం లేదని.. అయినా ప్రతినెలా ఎక్సైజ్ సిబ్బందికి ఇస్తున్నామని కొందరు మద్యం వ్యాపారులు ఎక్సైజ్ శాఖ అధికారులపై విసుగు చెందుతున్నారు. ఇప్పుడు జాతర పేరిట వసూళ్లకు పాల్పడడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మద్యం దుకాణాల పక్కనే బెల్టు షాపులు , తెల్లవారుజామునే తెరుచుకుంటున్న బార్ , డాబాల్లో మద్యం సేవిస్తున్నా కన్నెత్తి చూడకుండా ఉండేందుకు, గ్రామ గ్రామాన బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా తనిఖీలు చెయ్యకుండా కుర్చీలకే ఫెవికల్ వేసుకోని కూర్చోవడం వెనుక ఉన్న రహస్యం ఎక్సైజ్ శాఖ అధికారులకు నెల నెలా ముడుపులు ముట్ట చెప్పడమే ఇందుకు ప్రధాన కారణమని ఎమ్మిగనూరు మొత్తం కోడై కూస్తుంది. మరి ఇంత జరుగుతున్నా జిల్లా ఎక్సైజ్ శాఖ యంత్రాంగం మాత్రం మామూలుగా తీసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఘనంగా పారువేట మహోత్సవం



**కొత్తపల్లె, జనవరి 16, ప్రభాతవార్త:** తాండవమల్లేశ్వరస్వామి తిరునాల సందర్భంగా కొత్తపల్లెలో శుక్రవారం పారువేట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నందిశ్వరునిపై దేవతామూర్తులను ఊరేగించారు. గురువారం ఆలయ ధర్మకర్త శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైభవంగా సభాపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం

**బనగానపల్లె జనవరి 16 ప్రభాత వార్త :** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం కనుమను పురస్కరించుకొని దేవస్థానం నందు ఉదయం భక్తులచే గోపూజ నిర్వహించడం జరిగినది. సాయంత్రం శ్రీ చౌడేశ్వరి అమ్మవారు మరియు శ్రీదేవి భూదేవి చెన్నకేశవ స్వామి వార్ల పారువేట ఉత్సవం మరియు గ్రామోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించబడినది.ఇందులో భాగంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వహణాధికారి నల్ల కాలువ శ్రీనివాస రెడ్డి, ఆలయ ఛైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి , డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి లు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పర్యవేక్షించారు. ఇందులో అష్ట పుర గ్రామస్తులు మరియు నందవరం గ్రామస్తులు ,ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 23న సత్యహరిచంద్ర పూర్తి నాటకం

**రుద్రవరం, జనవరి 16, ప్రభాతవార్త:** అహోబిలలం శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవంలో భాగంగా రుద్రవరం మండలం తిమ్మనపల్లె గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి పార్వేట సందర్భంగా ఈనెల 23న శుక్రవారం రాత్రి గ్రామపెద్దల ఆద్వర్యంలో గొప్ప పౌరాణిక నాటకం ప్రదర్శన జరుగుతుందని తిమ్మనపల్లె గ్రామ పెద్దలు తెలిపారు. హరిచంద్రుడులుగా జూనియర్ డి వి సుబ్బారావు, బద్వేల్ కిరణ్‌కుమార్‌లు, విశ్వామిత్రుడుగా బద్వేల్ నారాయణరెడ్డి, నక్షత్రకుడిగా డి సి ప్రసాదరావులతో పాటు సీనియర్ నాటక నటులు ప్రదర్శిస్తున్నారు. అలాగే సత్యహరిచంద్ర పూర్తి నాటకంతో పాటు భవానీ సీనులు ప్రదర్శింపబడతాయని వారు తెలిపారు.

# శోభాయమానం.. శ్రీ రామలింగేశ్వరస్వామి రథోత్సవం

**: పుర వీధులగుండా ఊరేగిన స్వామివారు : రథోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు : డీఎస్పీ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహణ : అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**మంత్రాలయం, జనవరి 16, ప్రభాతవార్త;** కోరిన భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న రాంపురం శ్రీ రామలింగేశ్వరస్వామి మహా రథోత్సవ వేడుకలు శుక్రవారం శోభాయమానంగా జరిగింది. వేద పండితుల మంత్రాచ్ఛరణలు, మంగళవాయిద్యాలు, గొరవయ్యల నృత్యాలు, భక్తుల నందికోలు, హరిదాస కీర్తనలు, కోలాటాలు తదితర కార్యక్రమాల మధ్య ఆలయ ధర్మకర్తలైన సీతారామిరెడ్డి, బాలనాగిరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, ధరణిరెడ్డిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ వేడుకలు మహా రథోత్సవంలో ముగిశాయి. ఈ వేడుకల్లో భాగంగా వేకువజాము నుంచే ఆలయ అర్చకులు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం నుంచి ఆలయ ధర్మకర్తల ఇంటి వరకు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా వచ్చి రథంపై ప్రతిష్టాపన చేశారు. తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం, తాగునీరు తదితర వసతులు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ భార్గవి, సీఐ రామాంజులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సాయిప్రసాద్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రుద్రగౌడ్, వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.మోహన్‌రెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# ముగిసిన జిల్లాస్థాయి సూపర్8 క్రికెట్ టోర్నమెంట్



**వెల్దుర్తి, జనవరి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో బిఎస్ఎస్ఆర్ యూత్ సారధ్యంలో జిల్లాస్థాయి సూపర్8 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ తెదేపా జిల్లా నాయకులు, కీర్తిశేషులు బొమ్మన శివశంకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహించినట్లు వారు తెలిపారు. గత వారంరోజులుగా నిర్వహించిన పోటీలు శుక్రవారం ఫైనల్‌మ్యాచ్‌తో ముగిసింది. విజేతలకు ముఖ్య అతిథులు టి.ఇ.బలరాంగౌడ్, రామళ్లకోట రామక్రిష్ణఆచారి, గుంటుపల్లి ఈదుల వెంకట రాముడు, ఏఎస్సై ఫణిరాజ్‌ల చేతుల మీదుగా విజేతగా నిలిచిన అశోక్‌జట్టుకు రూ.20వేలు నగదును, రన్నర్ రైజింగ్‌స్టార్స్ జట్టుకు రూ.10వేలు నగదుతో పాటు ట్రోఫిని అందజేశారు. ఇక మూడో విజేతగా నిలిచిన ఏబిఎం జట్టుకు రూ.5వేలు నగదును ట్రోఫి అందించారు. బెస్ట్ ఆర్గనైజర్స్‌గా రాంబాబుకు సైతం ట్రోఫి అందించారు. తెదేపా నాయకులు చిన్నగోపాల్‌గౌడ్, మంగంపల్లిశీను, కలుగోట్ల రామక్రిష్ణ, గోవర్దనగిరి రామచంద్రుడు, క్రీడాకారులు చిరంజీవి, బాచి పాల్గొన్నారు.

# ప్రాతకోటలో వైభవంగా రథోత్సవం



**పగిడ్యాల, జనవరి 16, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడరమ ప్రాతకోటలో వెలసిన శ్రీనందీశ్వర, కాశీవిశ్వేశ్వర, తూర్పు ప్రాతకోటలో వెలసిన శ్రీగంగా పార్వతి నాగేశ్వరస్వామి వారల సంక్రాంతి తిరుణాలలో బాగంగా గురువారం రాత్రి 6.30గంటలకు రథోత్సవ కార్యక్రమము వైభవంగా జరిగింది. జనం అత్యధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిఇపోయిది. పడమర ప్రాతకోటలోని శ్రీనందీశ్వర, కాశీవిశ్వేశ్వర ఆలయ పూజారులు ముందుగా ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య, నంద్యాల టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డికి, సర్పంచ్ పిట్టల శేషమ్మకు పూర్వకుంభంతో ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు చేశారు. ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య, మాండ్ర శివానంద రెడ్డి, టిడిపి రాష్ట్రకార్యనిర్వాహణకార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్నవెంటకస్వామి, నందికొట్కూరు మార్కెట్‌యార్డు చైర్మెన్ ప్రసాదరెడ్డి, కడియం వెంకటేశ్వర్లుయాదవ్, సర్పంచ్ పిట్లల శేషమ్మ, డాక్టర్ నాగశేషులు, డిష్ శేషు, తెలుగు వెంకటేశ్వర్లు, నగినేల వెంకటరమణ, బళ్ళారి శ్రీనివాసులు, మిద్దె శ్రీనివాసులు, బాలీశ్వరగౌడు, వెంకటరెడ్డి, దశరథరామిరెడ్డి, రామనాయుడు, అల్లీహుసేన్, మసీదుల సుభాన్ భాష, రథోత్సవ కార్యక్రమం పాల్గొన్నారు. టిడిపి నాయకులు, బిజెపి, నాయకులు,, జనసేన నాయకులు అభిమానులు కులమతాలకు అతీతంగా సమీపగ్రామాల నుండి జనం అత్యధికసంఖ్యలో పాల్గొన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా మంద జాగ్రత్తగా నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం తగిన చర్యలు చేపట్టారు. పగిడ్యాల ఎస్ఐ నరేంద్ర, జూపాడుబంగ్లా ఎఐ మల్లికార్జున, మిడుతూరు ఎస్ఐ ఓబులేసు, ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బండలాగుడు పోటీలు



**డోన్ రూరల్, జనవరి 16, ప్రభాతవార్త :** డోన్ మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో సంక్రాంతి పండుగను మరియు గ్రామంలో ఉన్నటువంటి చెన్నకేశవ స్వామి తిరుణాల మహోత్సవ సందర్భంగా మూడు రోజులపాటు చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా ఘనంగా బండ లాగుడు సిని నిర్మాత మహేష్ కన్నా సర్పంచ్ చంద్రన్న లో పోటీలను శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ నుండి మూడు రోజులపాటు చెన్నకేశవ స్వామి జాతర జరుగుతుందని అందులో రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను నిర్వహించడం జరుగు తుందన్నారు కావున మూడు రోజులపాటు జరిగిన పోటీలలో గ్రామానికి వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దలు పేర్కొన్నారు. గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు. గెలుపొందిన వృషభ రాజుల యజమానులకు బహుమతులను అందజేశారు

# టీడీపీ కార్యాలయంలో సంక్రాంతి సబరాలు



**నంద్యాల, జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగు సాంస్కృతి సాంప్రదాయాలు, ప్రతిబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈవేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. డోలు సన్నాయి వాయిద్యాల మధ్య గంగిరెద్దులు చేసిన ప్రదర్శనలు తిలకించిన వారిని అలరించాయి. మన పల్లెటూరు సాంప్రదాయాన్ని పట్టణ నడిబొడ్డున పునఃసృష్టించడంతో కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుప్రజలందరికి ముఖ్యంగా నంద్యాల నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి సంక్రాంతి, కనుమ పండుగలు ప్రతి ఇంట్లో సుఖసంతోషాలను నింపాలని ఆయన అకాంక్షించారు. మన ఆచారవ్యవహారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పార్టీ కార్యకర్తలు, నాయకులందరు కలిసికట్టుగా పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్, మాజీ కౌన్సిలర్లు శివశంకర్‌యాదవ్, ఆజ్మీర్, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్‌కుమార్, జోషఫ్, నాగేశ్వర్‌రావు, సాయిరాం, రాయల్, మంజుల సుబ్బరాయుడు, మఠాటి సూరి, తిమ్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా కవిరాజు జన్మదిన వేడుకలు



**నంద్యాల, జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధిః** హేతువాదం, మానవతావాదం తెలుగు సాహిత్యంలోకి తీసుకువచ్చిన మొదటి కవి త్రిపురనేని రామస్వామి చౌదరి జన్మది వేడుకలు పోలీస్ అధికారులు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ అదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యన్ యుగంధర్‌బాబు ఆధ్వర్యంలో త్రిపురనేరి రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ కవిరాజు అని పిలువబడే ప్రముఖ తెలుగు సాహిత్యకారుడు సంఘ సంస్కర్త, హేతువాది, స్వాతంత్ర్య సమరయోధుడు త్రిపురనేని రామస్వామి 1887 జనవరి 15న కృష్ణా జిల్లాలోని అంగలూరు గ్రామంలోని రైతు కుటుంబంలో జన్మించారన్నారు. లంగన్‌లో న్యాయశాస్త్రం చదివి న్యాయవాదిగా పనిచేశారు. సంస్కృతం ఆంగ్ల భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండేవారన్నారు. ఈయన మతమౌఢ్యం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారన్నారు. కొందరు ఆయనను తెలుగు పేరియర్‌తో పోలుస్తారన్నారు. సాయుధ బలగాల డిఎస్పీ శ్రీనివాసులతో రిజర్వు ఇన్‌స్పెక్టర్‌లు బాబు, సురేష్ బాబు, రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్లు కాళీ శ్రీ చరణ్, మనోహర్, హార్షవర్ధన్‌రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వశిక్షాఅబియిన్ ఎఈ మృతి

**: నివాళ్లు అర్పించిన కాటసాని**



**కోవెలకుంట్ల, జనవరి 16, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణానికి చెందిన సర్వశిక్షా అబియాన్ పథకానికి చెందిని ఎఈ పల్లె మదుబాబు మృతి చెందడముతో అయన మృతదేహముపై పుష్పసగుచ్ఛం ఉంచి నివాళ్ల అర్పించారు. అనంతరము కుటుంబ సభ్యులను ఓదార్చారు. అటు తర్వాత మీతికి గల కారణాలను అరా తీశారు. ఈయన వెంట బివి.నాగార్జునరెడ్డి రాంమోహన్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాపరెడ్డి, చిక్కెపల్లి ప్రసాదరెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**బేతంచెర్ల, జనవరి 16, ప్రభాతవార్తః** మండల పరిధిలోని సీతారామాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శరవేణి దస్తగిరి (30) అనే వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ కె తిరుపాల్ తెలిపారు. వివరాల మేరకు మండల పరిధిలోని శంకరాపురం గ్రామానికి చెందిన దస్తగిరి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనకనుండి వెళ్తున్న బోలెరో వాహనం సీతారామాపురంలో ఢీకొంది. దీంతో తీవ్రగాయాలకు గురైన దస్తగిరిని చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సపొందుతూ కోలుకోలేక మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈసంఘటనపై మృతుని భార్య సుజాత ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడున్నారు.

# కబడ్డీ విజేతలకు బహుమతి ప్రధానం



**ఆస్పరి, జనవరి 16, ప్రభాతవార్త:** మకర సంక్రాంతి పండుగ పురస్కారించుకొని మండల కేంద్రమైన ఆస్పరిలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండు రోజుల పాటు ఆస్పరి యూత్ సేవా సమితి ఆర్గనైజర్లు తలారి రామకృష్ణ, అరవింద్, హేమంత్, నరసింహా, సంజన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులుప్రధానం చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి గోనెగండ్ల జట్టుకు రూ.30,016, రెండవ బహుమతి ఆస్పరి జట్టుకు 20,016, మూడవ బహుమతి కైరుప్పల జట్టుకు రూ.10,016, నాలుగవ బహుమతి 3,016 నగదును సర్పంచ్ మూలింటి రాధమ్మ, జిల్లా కేడిసిసి మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సి.ఐ.గంగాధర్, మేకల రంగనాథ్, విశ్వనాథ్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలు అందుకున్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించినప్పుడే నిజమైన గెలుపు ఉంటుందన్నారు. క్రీడల వలన మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. క్రీడా స్పూర్థిని ప్రోత్సాహించేలా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం హార్షించదగ్గ విషయమని వారు తెలిపారు. మహేష్, రాజు, లింగమయ్య, రాఖీ, మహేష్, ఖాదర్, పరిసప్ప, ఉరుకుంద, శంకరబండ మహానంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శతవార్షికోత్సవాల ముగింపు బహిరంగసభ



**కర్నూలు, జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి ః** జనవరి 18న ఖమ్మంలో జరుగు శతవార్షికోత్సవాల ముగింపు బహిరంగసభకు ప్రజలను సమీకరించడానికి రాష్ట్ర పార్టీ చొరవ తీసుకొని ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. 17 వ తేదీ రాత్రి 6 గంటలకు గుంతకల్ లో ఒక ప్రత్యేక రైలు బయలుదేరుతుంది. ఈ రైలు పెండేకల్ ఆర్ఎస్, డోన్, నంద్యాల లో ఆగుతుంది. ఈ రైలులో కర్నూలు జిల్లాకు ఎనిమిది బోగీలు కలవు, గుంతకల్లు, పెండేకల్ జంక్షన్, డోన్, రైల్వే స్టేషన్లలో పార్టీ నాయకులు కార్యకర్తలను ఎక్కించాలి. రెండవ రైలు ధర్మవరం లో రాత్రి 7 గంటలకు బయలుదేరుతుంది. ఈ రైలులో రెండు భోగీలు మన జిల్లాకు కలవు. డోన్ లో స్టాపింగు కలదు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలాల కార్యదర్శులు, ప్రజాసంఘాల నాయకులు పట్టుదలతో ప్రాంతాలవారీగా కార్యకర్తలను సమీకరించాలని బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి విజ్ఞప్తి చేసారు.

# శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న బైరెడ్డి



**నందికొట్కూరు, జనవరి 16, ప్రభాతవార్త:** తిరుపతిలోని తిరుచానూరులో వెలసిన శ్రీపద్మావతి అమ్మవారిని సీనియర్ నాయకులు మాజీఎమ్మెల్యే బైరెడ్డిరాజశేఖర్‌రెడ్డి కుటుంబ సమేతంగా శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి కుంకుమార్చన, విశేష పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అలయ మర్యాదలతో ఆయన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి శేష వస్త్రంలో సన్మానించారు. బైరెడ్డి భారతమ్మ, ఆయన కుమార్తె బైరెడ్డి శర్వాణి లు పాల్గొన్నారు.

# నిజాయితీకి దక్కిన విజయం..



**హొళగుంద, జనవరి 16, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిపై రాజకీయ కక్షతో గత ప్రభుత్వం నమోదు చేసిన అక్రమ కేసును గౌరవ న్యాయస్థానం కొట్టివేయడం ప్రజాస్వామ్య విజయమని టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ తీర్పు న్యాయ వ్యవస్థపై సామాన్య ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి చాటి చెప్పిందని, నిరూపించిందన్నారు. ఈ తీర్పుతో చంద్రబాబు నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడిందని, న్యాయస్థానాలు ఎప్పుడూ సత్యం పక్షానే ఉంటాయని ఈ ఘటనే నిరూపించిందని ఆయన తెలిపారు.

# ఆలూరు ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



**హొళగుంద, జనవరి 16, ప్రభాతవార్త;** ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిని హొళగుంద మండలం ఎండి హళ్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు చిప్పగిరికి వెళ్లి కలిశారు. ఇటీవల ఎమ్మెల్యే రెండు కాళ్లకు హైదరాబాద్‌లో సర్జరీ చేయించుకున్నారు. డిశ్చార్జి అయి స్వగ్రామమైన చిప్పగిరికి రావడంతో వెళ్ళ నాయకుఉలు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా, పూలమాలలు వేశారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసకుఉన్నారు. వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే త్వరగా నడవాలని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# ఆదోని జిల్లా సాధన కోసం ఐక్యంగా పోరాడుదాం..!



**హాలహర్వి, జనవరి 16, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా సాధన కోసం ఐక్యంగా పోరాడుదామని హాలహర్వి జేఏసీ నాయకులు పార్థన్న, నరసింహా, నాగరాజులు అన్నారు. ఆదోనిజిల్లా సాధనకు వారు మద్దతు ప్రకటించారు. శుక్రవారం వారు దీక్షా శిబిరంలో మాట్లాడారు. ఆదోని జిల్లాతో బడుగుబలహీనవర్గాల ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆదోనిజిల్లా సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి గానూ తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఆదోని జిల్లా అయితే ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అంతేగాకుండా రాష్ట్రం సంక్షేమ పథకాలు సకాలంలో నిరుపేదలకు అందుతాయని తెలిపారు. ఆదోనిని జిల్లాగా ప్రకటించేంతవరకు ఉద్యమం ఆగదని తెలిపారు. ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ప్రజలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలి



**మద్దికెర, జనవరి 16, ప్రభాతవార్త;** ప్రైవేట్ రంగంలో కూడా ఎస్సీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు సువర్ణ రాజు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో మాదిరి గానే ప్రైవేట్ రంగంలో కూడా ఎస్సీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. కంప్యూటర్ యుగంలోకూడా కులాలమధ్య చిచ్చుపెట్టి ఎస్సీలపై అతికిరాతకంగా దాడులు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీల చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన చేసుకోవా లన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పారా రాఘవేంద్ర ఏర్పాటు చేసిన రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు జన్మదిన వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి భారీ జన సమూహం మధ్యలో కేకు కటింగ్ చేశారు. టీడీపీ జిల్లా నాయకులు గూడూరు ధనుంజయ, ఉప్పర రంగయ్య, రమేష్, భీమలింగ, ఎర్రిస్వామి, సాలరంగడు, జూటూరు నాగరాజు, గోపి, ఏసన్న పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గా భోగేశ్వరురుడు, లక్ష్మీ చెన్నకేశవస్వామి పార్వేట ఉత్సవం



**గడివేముల, జనవరి 16, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో శుక్రవారంనాడు కనుమ పండగ సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి పార్వేట ఉత్సవం ఘనంగా జరిగింది. అలాగే గడిగరేవుల గ్రామంలో శ్రీ దుర్గా సమేత భోగేశ్వరుడి పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో పురవీధులగుండా స్వామివారి పల్లకిని ఊరేగిస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గిరిధర్‌శర్మలు ఆలయ చైర్మన్ కంది శ్రీనివాసులు, ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది రమణ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పార్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. గొర్రెను పట్టుకునే కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని గొర్రెను పట్టుకుని తమ సొంతం చేసుకున్నారు. గడివేముల మండలవ్యాప్తంగా కనుమ పండగను పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి పిండి వంటలు చేసుకుని సంక్రాంతి పండగను జరుపుకున్నారు. గ్రామపెద్దలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి ఇంట సిరిసంపదలు వెల్లివిరియాలి

**- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి, జనవరి 16, ప్రభాతవార్త :** ప్రతి ఇంట సిరిసంపదలు వెల్లివిరియాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం ఆమె కర్నూలు నగరంలోని తన స్వగృహంలో కుటుంబసభ్యులతో కలిసి రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను ఉంచారు. బోగిమంటలను వేసి కుటుంబ సభ్యులతో ఆస్వాదించారు. సూర్యదేవాలయానికి వెళ్లి స్వామివార్లకు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ప్రత్యేక పూజలు చేశారు. గోమాతకు సైతం పూజలు చేసి, చిన్నారులకు బోగిపళ్లు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె పత్తికొండ నియోజకవర్గ ప్రజలందరికి భోగి, సంక్రాతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని నిత్యం పరితపించే మాజీ సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న) కుటుంబసభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నానన్నారు. ఈ భోగి మనందరి జీవితాల్లో భోగభాగ్యాలతో పాటు సుఖసంతోషాలను అందించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంగాటి వాసంతమ్మ, కుటుంబసభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన వైసిపి నాయకులు..



**పెదకడబూరు జనవరి 16 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే బాలనాగరెడ్డి సొంత గ్రామైన రాంపురంలో జరిగే శ్రీ రామలింగేశ్వర రథోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సీతారాం రెడ్డి యువనేత ప్రదీప్ రెడ్డి ఆహ్వానం మేరకు వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆర్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దకడబూరు మండలం నుండి ఆ గ్రామాలకు చెందిన వైసిపి ముఖ్య నాయకులు శుక్రవారం ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు ప్రతి ఏటా సంక్రాంతి పండుగ కనుమ రోజున జరిగే రథోత్సవ వేడుకలు రాంపురం రెడ్డి సోదరులు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు ఈ వేడుకల్లో తమ అభిమాన నాయకులను కలుసుకొని వైసిపి కార్యకర్తలు సందడి చేశారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**ఆదోనిలీగల్, జనవరి 16, ప్రభాతవార్త;** యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్, బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఈరన్న, డీవైఎఫ్ఐ మాజీ నాయకులు లక్ష్మన్న, జిల్లా ఉపాధ్యక్షులు రవి, కాలనీ పెద్దలు ఈరప్ప అన్నారు. సంక్రాంతి సందర్భంగా గురువారం డీవైఎఫ్ఐ-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని తిక్కస్వామి దర్గా ఏరియాలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు ముగిశాయి. విజేత జట్టు ఆర్‌సీ బాయ్స్ క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. వారు మాట్లాడుతూ చాలా ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఫిజికల్ గేమ్స్ ఆడడం వల్ల ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండడానికి ఉపయోగ పడుతుందని, అందుకే రోజూ మొబైల్ గేమ్స్‌ను మానేసి ఫిజికల్ గేమ్స్ ఆడాలని పిలుపునిచ్చారు. క్రికెట్, కబడ్డీ ఏదైనా ఆటలు నిర్వహించుకోవడానికి యువతీ, యువకులకు స్థానికంగా ఎటువంటి మైదానాలు లేకపోవడంతో సొంత స్థలాల్లోనే ఆడుకుంటున్నారన్నారు. స్థానికంగా యువత ఆటలు నిర్వహించు కోవడానికి ప్రభుత్వం మైదానాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను కూటమి ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలన్నారు. యువత బాగా చదువుకుని ముందుకు రావాలన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లి జీవితాలను నాశనం చేసుకోరాదన్నారు. కాలనీ యువకులు వినోద్, వీరేష్, నాగరాజు, కైలాష్, కుమార్, కార్తీక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మద్దతు ధరపై కందులు కొనుగోలు చేస్తున్నాం

**వెల్దుర్తి, జనవరి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలోని యన్.సి.సి.యఫ్, మార్క్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో కనీసమద్దతు ధర రూ.8వేలు కందులు కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి(ఏఓ)అక్బర్‌బాష తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాల్లో రైతుసేవాకేంద్రాలను రైతులు సంప్రదించి కందులను మద్దతు ధరపై అమ్ముటకు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎకరానికి 5.45 క్వింటాళ్లచొప్పున మద్దతుధరపై కొనుగోలు చేయుటకు అవకాశం ఉందన్నారు. ఖరీఫ్ 2025లో కంది పంటసాగు చేసిన రైతులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. తేమ శాతం12 లోపు ఉంటేలా చూసుకొని బాగా ఆరిన కందులను రైతులు తీసుకొని కొనుగోలు కేంద్రానికి రాగలరన్నారు. ఏమైనా సందేహాలు ఉన్న రైతులు డిసిఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ షేక్షావలి ఫోన్9381004545 అను నెంబర్‌కు సంప్రదించవచ్చన్నారు.

# ఘనంగా జాతీయ సైనిక దినోత్సవ వేడుకలు



**దేవనకొండ, జనవరి 16, ప్రభాతవార్త;** జాతీయ సైనిక దినోత్సవ కార్యక్రమం మండలకేంద్రమైన దేవనకొండలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. సైనిక అధికారులు, సైనికులు, మాజీ సైనికులు, యువకులు మరియు ప్రజలు దేవనకొండ బస్టాండు నుంచి పంచాయతీ కార్యాలయం మీదుగా పోలీస్‌స్టేషన్ సర్కిల్ వరకు సైనికులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విశిష్ట అతిథి సాయికుమార్ దత్తు ఎస్ఈ (ఐడీఎస్ఈ), ముఖ్య అతిథిగా మాజీ కెప్టెన్ బి.సి.నరసింహులు, మాజీ ఆర్మీ సైనికులు బి.రామాంజినేయులు పాల్గొని మాట్లాడారు. లెఫ్టినెంట్ జనరల్ కె.యం.కరియప్ప 1949 జనవరి 15న మొట్టమొదటి భారత సైనిక ముఖ్య అధికారిగా కమాండర్ ఇన్ చీఫ్‌గా ఎన్నియ్యారన్నారు. ఆయన పదవి చేపట్టిన 2017 జనవరి 15న 69వ భారత సైనిక దినోత్సవంగా న్యూఢిల్లీలో జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం భారత సైనిక దినోత్సవం రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరుపుకుంటున్నారన్నారు. సైనికుల ధైర్య సాహసాలు, త్యాగాలకు గుర్తుగా అమరవీర సైనికులను అభినందించడానికి ఈరోజును భారత సైనిక దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. సైనికులు వారు అందించిన కర్తవ్య సేవలకుగానూ పరమ విశిష్ట సేవా పథకం, విశిష్ట సైనిక పురస్కారం, పరమవీరచక్ర, అశోకచక్ర, మహావీరచక్ర, కీర్తి చక్ర, శౌర్యచక్ర వంటి పురస్కారాలతో ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. స్వాతంత్ర్యం మనకు రాకముందే ఇండియన్ నేషనల్ ఆర్మీ కెప్టెన్ మోహన్‌సింగ్ ఆధ్వర్యంలో 1942లో ఏర్పాటయ్యిందన్నారు. 1943 నుంచి 1945 వరకు కమాండర్ అండ్ చీఫ్‌గా సుభాష్‌చంద్రబోస్ పని చేశారన్నారు. జై హింద్ నినాదం అప్పుడే వాడుకలోకి రావడం జరిగిందన్నారు. భారత సైనికులు యుద్ధాలు, దేశభద్రత సేవలే కాక, దేశంలో సంభవించే అనేక విపత్కర పరిస్థితుల్లో వరదలు, భూకంపాలు, అనేకరకాల ప్రమాదాల్లో కూడా ధైర్య సాహసాలు, త్యాగం ప్రదర్శించి దేశ ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయడానికి సిద్ధంగా ఉంటా రన్నారు. దేవనకొండ గ్రామంలోని యువకులకు సైనికులుగా, పోలీసులుగా, వివిధ రకాల భద్రతా సిబ్బందిగా ఎంపిక కావడానికి సలహాలు, సూచనలు, శిక్షణ ఇస్తూ ఈ గ్రామ సైనికులు మాజీ సైనికులు వారిని ప్రోత్సహించడం అభినందించాల్సిన విషయమన్నారు. అందులో భాగంగా యువకు లకు స్టడీ మెటీరియల్, షూష్ పంపిణీ చేయడం శుభపరిణామమన్నారు. ముఖ్య అతిథులు, సైనికులు, మాజీ సైనికులు యువకులకు స్టడీ మెటీరియల్, షూష్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మాజీ సైనికులు కె.గోవిందు, కె.వెంకటేశ్వర్లు, కె.నాగరాజు, జి.రాముడు, వి.అంకిరాజు, రిటైర్డ్ హెచ్ఎం ఎ.ఉచ్చీరప్ప, రమేష్, రంగన్న, గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తరిగోపులలో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు భీభత్సం

**: క్రీడామైదానంలో బీరుసీసాలు, కుర్చీలు ధ్వంసం : తెలుగు తమ్ముళ్ల ఫ్లెక్సీలు మాయం**



**తరిగోపుల (జూపాడుబంగ్లా), జనవరి 16, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపులలో గురువారం అర్థరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు భీభత్సం సృషించారు. శ్రీ అనంత నాగేశ్వరస్వామి, శ్రీలక్ష్మీ చెన్న కేశవ స్వామి తిరుణాల సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడామైదానంలో గురువారం రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంబించారు. ఎద్దుల బండలాగుడు పోటీలు ముగిసిన అనంతరం శుక్రవారం కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు గ్రామస్థులు క్రీడాకారులకు ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా తెలుగుతమ్ముళ్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గ్రామంలో టిడిపిలో రెండు వర్గాలకు చెందిన నాయకులు పోటీపోటిగా తమ అగ్రనాయకుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇది జీర్ణించుకోలేని గుర్తుతెలియని వ్యక్తులు క్రీడామైదానంలో మద్యం సేవించి బీరు సీసాలు ధ్వంసం చేశారు. దీంతో కబడ్డీ క్రీడా మైదానం అంతా గాజు వడకలు పడ్డాయి. అదేవిధంగా క్రీడాకారుల కోసం భోజనం తయారు చేసేందుకు సిద్దంగా వుంచిన మూడు పోయిలు, టిడిపిలో ఓ వర్గానికి చెందిన నాయకులకు సంబందించిన ఫ్లెక్సీలు మాయం అయ్యాయి. గ్రామం నడిబోడ్డున మిద్దెపై ఏర్పాటు చేసిన టిడిపి నాయకుల ఫ్లెక్సీలో నాయకుడు దొరబాబురెడ్డి ఫోటోను కత్తించారు. అంతటితో అగని గుర్తుతెలియని వ్యక్తులు మైదానంలో ఉంచిన సూమారు 20 కుర్చీలను ధ్వంసం చేసారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏఎస్ఐ సంజీవ సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించినట్లు దొరబాబురెడ్డి తెలిపారు.

# ఈ రోడ్లు ఇంతే.. ఆదమరిచి ప్రయాణిస్తే ప్రాణాలు హరీ..!

- గుంతలమయంగా మారిన రోడ్లు
- ఏళ్ల గడుస్తున్నా రోడ్లు వేయని వైనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**హాలహర్వి, జనవరి 16, ప్రభాతవార్త;**

అసలే గుంతలమయమైన రహదారులు. ఆపై భారీ వర్షాల నేపథ్యంలో రహదారులు దారుణంగా మారాయి. అడుగుకో గుంత... వాటిపై వెళ్తే నడుములు విరుగుతాయి. రాళ్లు తేలిన రహదారులు. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురై ఆసుపత్రి పాలు కావాల్సిందే. ఈ రహదారుల్లో ప్రయాణంతో ఒళ్లు హూనమవుతుందని వాపోతున్న ప్రజలు. ఏళ్లు గడుస్తున్నా అధ్వానంగా మారిన రహదారులకు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు.... ఇది హాలహర్వి మండలంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల దుస్థితి. రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళితే..



మండలంలోని చింతకుంట నుంచి కొక్కరచేడు, బేవినహాళ్, సాకిబండ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు పూర్తి స్థాయిలో అధ్వానంగా మారాయి. ఆ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుంది. అడుగడుగునా మోకాలు లోతు గుంతలు ఏర్పడ్డాయి. ఆదమరిచి ఈ రోడ్లపై ప్రయాణం చేస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిందే. రోడ్లు ఛిద్రమై పదేళ్లు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలంలో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. రోడ్లు ఇలా అధ్వానంగా ఉండడంతో ఆ గ్రామాలకు అత్యవసర సమయంలో 108 వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. నిట్రవట్టి గ్రామం నుంచి విరుపాపురంకు వెళ్లే రోడ్డు, గూళ్యం నుంచి సిద్ధాపురం, బల్లూరు గ్రామాలకు వెళ్లే రోడ్లు పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు

**బనగానపల్లె జనవరి 16 ప్రభాతవార్త:**

వైయస్సార్ పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ 2.0 కాటసాని 2.0 ను చూస్తారని బనగానపల్లె వైసిపి మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి తెలిపారు. గురువారము కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు బనగానపల్లె నియోజకవర్గ గ్రామ పంచాయతీ పరిశీలకుల నియామక సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో, గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి,గుండం నాగేశ్వర్ రెడ్డి,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అబ్దుల్ ఫైజ్, బీవీ నాగార్జున రెడ్డి,చిన్న బాబు,లక్కిరెడ్డి వెంకట సుధాకర్ రెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి,హరినాథ్ రెడ్డి,అంబటి రవి రెడ్డి, కానాల రవిరెడ్డి, అనిల్,వైఎస్సార్సీపీ




పార్టీ గ్రామ పంచాయతీ పరిశీలకులు, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేసేందుకు గ్రామపంచాయతీ పరిశీలకులు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు ఇప్పుడు కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపునిస్తాం పార్టీ ఆదేశించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ 2.0,కాటసాని 2.0 చూస్తారని కార్యకర్తలకు భరోసా కల్పించారు.

## కనుమ సందర్భంగా గోపూజా మహోత్సవం

**శ్రీశైలం ప్రాజెక్టు జనవరి 16, ప్రభాతవార్త :**



కనుమ పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు గోపూజ మహోత్సవాన్ని నిర్వహించింది. ఆలయ ప్రాంగణములోని శ్రీ గోకులం లోనూ మరియు దేవస్థానం గోసంరక్షణశాలలోనూ ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించ బడింది. ప్రతీనిత్యం ఆలయంలో ప్రాత:కాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించ బడుతున్నప్పటికీ, కనుమ పండుగ సందర్భంగా ఈ రోజు నిత్య గోసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు కె. సుధాకరరెడ్డి ఎ. శ్రీనివాసులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. ఈ విశేష కార్యక్రమములో ముందుగా ఆలయములోని శ్రీగోకులం వద్ద లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు. తదుపరి పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతి పూజజరిపించబడింది. అనంతరం శ్రీసూక్తంతోనూ, గోఅష్టోత్తర మంత్రంతోనూ, గోవులకు షోడశ ఉపచారాలతో పూజాదికాలు జరిపించబడ్డాయి. గోవులకు మరియు గోవత్సాలకు (ఆవుదూడలకు) నూతన వస్త్రాలు సమర్పించడం జరిగింది. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి. ఆ తరువాత దేవస్థానం గో సంరక్షణశాలలోని శ్రీకృష్ణుని విగ్రహానికి పూజాదికాలను జరిపించడం జరిగింది. తరువాత వృషభాలకు, గోవులకు సంప్రదాయ బద్ధంగా పూజాదికాలు జరిపి నూతన వస్త్రాలను సమర్పించారు. అదేవిధంగా ఈ విశేష కార్యక్రమములో వృషభాలకు కూడా సంప్రదాయబద్ధంగా పూజాదికాలతో గ్రాసం అందజేయబడింది. కాగా మన వేదసంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి.

## వైభవంగా అనంత నాగేశ్వరస్వామి రదోత్సవం




**తరిగోపుల(జూపాడుబంగ్లా), జనవరి 16, ప్రభాతవార్త**

'కొలిచిన వారికి కొంగుబంగారమైన శ్రీ అనంత నాగేశ్వరస్వామి, శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారి కళ్యాణం, రదజోత్సవం కార్యక్రమాలు తరిగోపుల గ్రామంలో గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ స్వామి వారి రదజయాత్ర గ్రామ పుర వీధుల గుండా సాగింది. ఈకార్యక్రమంలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమీప గ్రామాల ప్రజలు రదజోత్సవం తిలకించేందుకు అత్యధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆలయాల ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. అనంతరం గ్రామంలో రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర వ్హించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సంజీవ, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, ఆలయ కమీటి సభ్యులు, టిడిపి నాయకులు దొరబాబురెడ్డి, కోట్లనారాయణరెడ్డి, శ్రీ రాములు, వైసిపి నాయకులు లాయర్ వెంకటరెడ్డి, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలుకు చిక్కిన స్కూటీ దొంగ..

**ఆదోని క్రైమ్ జనవరి 16 ప్రభాతవార్త :**



ఆదోని2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్టీసీ కాలనీకి చెందిన ఉమాకాంత్ అనే వ్యక్తిదీ జుపిటర్ వాహనం ఎత్తికెళ్ళిన దొంగ సీసీ కెమెరాలలో దృశ్యం సోషల్ మీడియాలో చక్కెరలు కొడుతోంది టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపాడు .

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**పాములపాడు, జనవరి 16, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో వాడాల గ్రామానికి చెందిన జీవమ్మ (45) అనే మహిళ మృతిచెందినట్లు పాములపాడు ఎస్ఐ తిరుపాలు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఈనెల 15న వాడాల గ్రామంలో వారపు సంతలో కూరగాయలు తీసుకునేందుకు వచ్చిన జీవమ్మ కూరగాయాలు తీసుకొని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో అదేగ్రామానికి చెందిన గుర్రప్ప మోటార్‌సైకిళ్‌పై వెళ్తు జీవమ్మను ఢీకొనడంతో జీవమ్మ తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం నంద్యాలకు కుటుంబ సభ్యులు తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ కోలుకోలేక మృతి చెందారు. జీవమ్మ కుమారుడు బాలరాజు ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి నట్లు ఎస్ఐ తెలిపారు.



# బండలాగుడు పోటీలలో ప్రథమస్థానంలో.. పిన్నాపురం వృషభరాజములు

**ప్రథమస్థానంలో నిలిచిన వృషభరాజములకు రూ.50వేలు బహుమతి నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి**

**పగిడ్యాల, జనవరి 16,ప్రభాతావర్త :**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిన శ్రీనందీశ్వర, కాశీవిశ్వేశ్వర స్వాముల వారల సంక్రాంతి తిరుణాల సందర్భంగా అంతరాష్ట్రస్థాయిలో వృషభరాజముల న్యూక్యాటగిరి పోటీలను టిడిపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలోకి రాగానే బైరెడ్డికి పురోహితులు భాజాభజంత్రీలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వాముల వారి ఆలయాలల్లో బైరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం బైరెడ్డి రాజశేఖరరెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు పురపాలకసంఘం చైర్మెన్ దాసి సుధాకరెడ్డి, టిడిపి నాయకులు పల్లె రఘురామి రెడ్డి, రామనాయుడు, అల్లీ ఉశేన్, దశరథరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలలో 11జతల వృషభరాజములు పాల్గొన్నాయి. నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం గ్రామానికి చెందిన బోజమ్మగారి వెంకటకృష్ణయ్యకు చెందిన వృషభ రాజములు 20నిముషాలకు 3750 అడుగుల దూరం బండను లాగి ప్రథమస్థానంలో నిలిచింది. నంద్యాల



జిల్లా డోన్ మండలం కొత్తకోటకు చెందిన డాక్టర్ గురునాథ్‌కు చెందిన వృషభరాజములు 3515 అడుగుల దూరం లాగి రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా కోడుమూరు మండలం కొత్తపల్లి దుబ్బన్నకు చెందిన వృషభరాజములు 3325 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచాయి. కర్నూలు జిల్లా కోడుమూరు మండలం కొత్తపల్లికి చెందిన దుబ్బన్న, కృష్ణగిరి మండలం కంబాలపాడుకు చెందిన చిన్నరంగడు చెందిన వృషభరాజములు 3183.4 అడుగులదూరం లాగి నాల్గవస్థానంలో నిలిచాయి. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం పెద్దనెలటూరుకు చెందిన సి.నారసమ్మ కృషభరాజము, నంద్యాల జిల్లా పుసులూరుకు చెందిన గజ్జల వెంకటరుతీష్ కుమార్‌కుచెందిన వృషభరాజములు 3009 అడుగులదూరం లాగి ఐదవస్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరుకు చెందిన చిన్న మద్దయ్యకు చెందిన వృషభరాజములు 2794.7అడుగుల దూరం బండను లాగి ఆరవస్థానంలో నిలిచాయి. మొదటి బహుమతి రూ. 50వేలు (దాత: నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి) రెండవ బహుతి రూ. రూ. 30వేలు (దాతలు : టిడిపి రాష్ట్రప్రధానకార్యనిర్వాహకార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, చెరుకు అశోకరత్నం అశోక్‌గ్యాస్ ఏజెన్సీస్ నందికొట్కూరు) మూడవ బహుమతి రూ. 20వేలు (దాత మాకం రమేష్ పంచముఖ ట్రేడర్స్ నందికొట్కూరు) నాల్గవ బహుమతి రూ. 10వేలు (దాత మన గ్రోమోర్ సెంటర్ నందికొట్కూరు) ఐదవ బహుమతి రూ. 6వేలు (దాత కర్నూలు వెంకటరమరణ ఏజెన్సీస్) ఆరవ బహుమతి రూ. 5వేలు (దాత : మొల్లా రహమతుల్లా ) విజేతలైన వృషభరాజముల యజమానులకు నగద బహుమతులను టిడిపి రాష్ట్ర ప్రధానకార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, విశ్రాంత వ్యవసాయ సహాయ సంచాలకులు అశోకరత్నం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామనాయుడు, అల్లిహుసేన్, యర్రం దశరథరామిరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు బైరెడ్డి అభిమానులు వ్యాఖ్యాత వాడాల రామనాయుడు, లంకాలమాడలశివ తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు కార్యక్రమంలో దెబ్బ.. ఆత్మహత్య చేసుకున్న.. ఎఈ

**నంద్యాల, జనవరి 16,ప్రభాతవార్తప్రతినిది :**



గత ప్రభుత్వంహయాంలో చేపట్టిన నాడు నేడు కార్యక్రమాల దెబ్బ అ శాఖకు చెందిన ఎఈ మదుబాబు అత్మహత్య చేసుకున్న సంఘటన కోవెలకుంట్ల పట్టణంలోచోటు చేసుకుంది. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన ఎఈ మదుబాబు నాడు నేడు పథకములో ఎఈగా పని చేస్తున్నారు. అయితే నంద్యాల మండలంలోని మిట్నాల గ్రామంలో జరుగుతున్న మాడల్ స్కూలు లో నాడు నేడు కార్యక్రమానికి చెందిన పనులు చేస్తున్న సమయంలో అవకతవకలు జరిగాయిన అదికారులు నిందుల వేసి వత్తిడి చేయడముతో మనస్థాపము చెందిన ఎఈమదుబాబుబుదవారము ఉదయం 7గంటల సమంలో బ్లుప్రింటు కెమికల్ తాగి అత్మహత్య యత్నము చేశాడు దీనిని గమనించిన బార్యలు తల్లి సోదరి హుటా హుటిన నంద్యాలకు తరలించారు అక్కడి నుండి మెరుగైన వైద్యము కోసం కర్నూలోని ఒక ప్రవేటు అసుపత్రికి చికిత్స పొందుతు శుక్రవారము తెల్లవారుజామున 2గంటల సమయంలో మృతి చెందాడని బార్య సోదరుడు చెప్పారు. పోస్టు మార్టం అనంతరము కర్నూలు నుండి మృత దేహన్ని స్వస్థలము కోవెలకుంట్లకు తరలించారు. అందరికి సుపరిచతుడు కావడడము కడసారి మదును చూడటానికిజనం తండోపతండాలు వచ్చారు. ఇంతకి అక్కడ మిట్నాలలో ఏమి జరిగిందనేది పోలీసు విచారణలో తేలాల్సి ఉంది.

# దేశంలో రైతులు దళారీలచేతులల్లో మోసపోతున్నారు

- పోస్టుమాన్ రైతులు మాత్రమే నిజాయితీపరులు
- మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి

**పగిడ్యాల, జనవరి 16, ప్రభాతవార్త :**

దేశంలో రైతులు వ్యాపరస్తులు మధ్యదళారీల చేతులలో మోసపోతున్నారనీ, రాష్ట్ర టిడిపి మాజీ ప్రధానకార్యదర్శి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో వెలసిన శ్రీకాశీవిశ్వేశ్వర, శ్రీనందీశ్వరస్వాములు వారి తిరునాల సందర్భగా గురువారం అంతరా ష్ట్ర న్యూక్యాటగిరి వృషభరాజముల బలప్రదర్శన పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ పోస్టుమాన్ రైతులు మాత్రమే నీతినిజాయిపరులనీ అన్నారు. ఎంతో మంది ఎద్దు ముల్లుకర్ర అంటే తెలియనీవారు, వేరుశనగకు కింద పంట కాపు కిందకాస్తుందా పైన కాస్తుందాఅనీ తెలియనీ నాయకులు ఉన్నారనీ ఎద్దేవచేశారు. రైతుల పరిస్థితి గురించి పార్లమెంటులో నంద్యాల ఎంపి డాక్టర్ శబరి ప్రశ్నించడం జరిగిందనీ, కాంగ్రెసు పార్టీ వెదవలకు తెలియడనీ వారు అల్లరి చేయడంవల్ల సమాధానం రాలేదన్నారు. మరో సెసెన్‌లో తప్పకుండా



ఎంపి డాక్టర్ శబరి అడిగిన ప్రశ్నకు సమాధానం వస్తుందన్నారు. పక్కరాష్ట్రాలలో మొక్కుజొన్న రూ.2400కొనుగోలు చేస్తున్నారనీ, మన రాష్ట్రంలో అలాంటి పరిస్థితిలేనీ మధ్యదళారీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈలాంటి వారి వల్ల రైతుల పరిస్థితి ధారుణంగా మారిపోయిందనీ కర్నూలులో అటోనడుపుకొనేవారికి పిల్లను ఇస్తారనీ, వ్యవసాయం చేస్తుంటే పిల్లను ఇవ్వడంలేదనీ రైతు దీనస్థితి నెలకొందన్నారు. వివిధరాష్ట్రాలో రైతుల పరిస్థితిపైన వారు పండించిన పంటల, మార్కెట్‌పై రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు పండించిన మొక్కొజొన్న, వరి మిరప ఇతర పంటలకు మద్దతు ధర కల్పించాలనీ ఎంఎల్ఏలు కలిసి సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికితీసుకెళ్లాలనీ తమ తరుపున కూడా విజ్ఞప్తిచేస్తున్నామన్నారు. అవులను తరలిస్తుండా నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం పట్టుకుని గోశాలకు తరలించడం అభినందనీమన్నారు. గోశాలలో ఎద్దులు ఉన్నాయనీ అఎద్దులను వ్యవసాయకోసం రైతులకు ఇచ్చేందుకు సిద్దంగా వున్నాయన్నారు. ఎద్దులను పోషించడం రైతులవద్ద ఆపరిస్థితి లేదన్నారు. మా తండ్రి మాజీ మంత్రి బైరెడ్డి శేషశయానారెడ్డి బండలాగుడు పోటీలకు పోషించేవాడనీ ఈపరిస్థితుల్లో ఎద్దులను పోషించడమే కాదు వ్యవసాయానికి ట్రాక్టర్‌కు డీజల్ పోసుకునే పరిస్థితి లేదనీ, ఎవ్వరు అధైర్యపడ వద్దని రైతులకు మంచి రోజులు మంచి రోజులు వస్తాయనీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నందికొట్కూరు పురపాలకసంఘం చైర్మెన్ దాసి సుధాకరరెడ్డి, టిడిపి నాయకులు పల్లె రఘురామిరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి, నాగేశ్వరెడ్డి, రామనాయుడు, అల్లీఉశేన్, దశరథరామిరెడ్డి, బైరెడ్డి అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివ భాష్యం సాగర్ ప్రాజెక్టుడ్యామ్ పరిసరాలలో.. పులుల సంచారం..!?

: నిషేధమైన ప్రదేశాలలో ప్రజలు, రైతులు వాహనదారులు, తిరుగవద్దు : పోచ మల్లికార్జున్ రెడ్డి

**ఆత్మకూరు జనవరి 16 ప్రభాతావర్త :**




మండల పరిధిలోని కొట్టాల చెరువు అడవి సమీపంలో శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు సమీపంలో పెద్ద పులులు, చిరుత పులులు, సంచరిస్తున్న నేపథ్యంలో పర్యాటకులు ప్రజలు అటవీ శాఖ అధికారుల అనుమతులు లేకుండా డ్యామ్ దగ్గరికి వెళ్తే జరగరాని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని శివ భాష్యం సాగర్ ప్రాజెక్టు చైర్మన్ పోచ మల్లికార్జున రెడ్డి ఆత్మకూరు ప్రాంత ప్రజలకు సోషల్ మీడియా ద్వారా పత్రిక విలేకరుల ద్వారా ప్రజలకు విన్నపించారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు వాహనాదారులు రైతులు నిషేధమైన అడవి ప్రదేశాలలో సంచరించకుండా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని తమ కుటుంబాలతో కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం..!

: జిల్లా కలెక్టర్ ఆదేశాలతోనే పండుగ పూట

: డిప్యూటీ తాసిల్దార్ రీ సర్వే రికార్డులు చూస్తున్నాం...

**ఆదోని క్రైమ్ జనవరి 16 ప్రభాతవార్త :** రాష్ట్రమంతా సంక్రాంతి సంబరాల్లో ఉంటే.. ఆదోని డిప్యూటీ తాసిల్దార్ సిబ్బంది పండుగ డ్యూటీతో బిజీగా ఉన్నారు. భోగి సెలవు రోజున కూడా ఆఫీసు తలుపులు తీసి, సోషల్ మీడియాలో వీడియో వైరల్ గా మారింది ఈ విషయమై డిప్యూటీ తాసిల్దార్ బాబు గారిని వివరణ కోరగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతోనే రెవెన్యూ రీసర్వే రికార్డులను, పాస్ బుక్ కరెక్, 22ఎ1, ఈటిపిఎస్ రికార్డుల, ఇనాం భూములను సవరణ చేయాలని ఆదేశాలతోనే పనిచేస్తున్నాం డిప్యూటీ తాసిల్దార్ బాబు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం మానుకోవాలని తెలిపారు



# వైభవంగా శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవం

**నంద్యాల, జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

ధనుర్మాస ఉత్సవాల ముగింపును పురస్కరించుకొని సంజీవనగర్ గేట్ వద్ద వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. కనువిందులగా జరిగిన ఈ రథోత్సవకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ స్వామివారిని దర్శించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తుల జయ జయధ్వనాల మధ్య ఆయన రథరాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్దలతో సాగిన ఈ రథోత్సవం పట్టణ వీధుల్లో అధ్యాత్మికశోభను నింపిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో నేరెళ్ళ అశోక్‌కుమార్, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్‌కుమార్, సాయి రాం, రాయల్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



## శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత.. ఆరాధన మహోత్సవం



**కల్లూరు అర్బన్, 16 ప్రభాతవార్త :**


కల్లూరు శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత మందిరంలో నిర్వహించిన 33వ ఆరాధన మహోత్సవంలో వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్‌రెడ్డి, ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాత ను దర్శించుకొని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా కాటసాని ర్నాభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, అవధూత రామిరెడ్డి తాత ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో 33వ వార్డు కార్పొరేటర్ మైతాపు నరసింహులు, వైఎస్ఆర్సీపీ నాయకులు రైతు సంఘం రంగప్ప, భాస్కర్, సుధాకర్ రెడ్డి, లోకరాజు, శ్రీకాంత్, టెంపుల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా శ్రీలక్ష్మీనరసింహాస్వామి పారువేట ఉత్సవాలు ప్రారంభం

-హాజరయిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**ఆళ్లగడ్డ, జనవరి 16, ప్రభాతవార్త:**

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీలక్ష్మీనరసింహా స్వామి సన్నిధిలో శుక్రవారం పారువేట ఉత్సవాలు అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా శ్రీజ్వాలా నరసింహాస్వామి సంక్రాంతి పర్వదినాన గురువారం ఎగువ అహోబిలం నుండి దిగువ అహోబిలం చేరుకున్నారు. శుక్రవారం అహోబిల మఠం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ విఎల్ఎం రామానుజన్ ఆధ్వర్యంలో ఆలయప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు అర్చక బృందం శ్రీజ్వాలా నరసింహాస్వామి, శ్రీప్రహ్లాదవరద



స్వాములకు ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం మండపంలో ఆశీనులను చేసి పారువేట ఉత్సవమూర్తుల ఎదుట కుంభహారతి నిర్వహించారు. స్వామివారి ఎదుట చెంచులు చేసిన నృత్యం చూపరులను ఆకట్టుకుంది. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అహోబిలం చేరుకొని పారువేట ఉత్సవ పల్లకీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆమెను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట ఉశేన్ బాష, అహోబిలం గ్రామ నాయకులు గూడూరు సంజీవరాయుడు, గంగాధర్ తదితరులున్నారు. వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా శ్రీజ్వాలా నరసింహాస్వామి శ్రీప్రహ్లాద వరదస్వాముల పారువేట ఉత్సవ పల్లకీ ఆలయం వెలుపలకు చేరుకుంది. పారువేట కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ నేతృత్వంలో రూరల్ సిఐ బీవీ రమణ ఆధ్వర్యంలో పార్వేట ఉత్సవాల కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. రాత్రి భక్తులందరు చూస్తుండగా పార్వేట ఉత్సవ పల్లకీ బాచేపల్లె వైపు తరలివెళ్లింది.

